News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 04 | సంచిక :319 | ఖమ్మం | మంగళవారం డిసెంబర్ 30, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

### అసెంబ్లీలో కేసీఆర్ తో రేవంత్ రెడ్డి
# కరచాలనం..

- కేసీఆర్ వద్దకు వెళ్లి పలకరించిన ముఖ్యమంత్రి
- ఆరోగ్యం గురించి వాకబు చేసిన రేవంత్
- రెండు నిమిషాలు సభలో ఉండి వెళ్లిపోయిన కేసీఆర్




తెలంగాణ అసెంబ్లీ సమావేశాలలో ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. విపక్ష నేత హోదాలో అసెంబ్లీకి వచ్చిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తో సీఎం రేవంత్ రెడ్డి కరచాలనం చేశారు. సభలో కేసీఆర్ వద్దకు వెళ్లి పలకరించారు. కేసీఆర్ ఆరోగ్యం గురించి సీఎం రేవంత్ రెడ్డి వాకబు చేశారు. మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, ఎమ్మెల్యే నవీన్‌యాదవ్ ఆయనను పలకరించి అభివాదం చేశారు.

## రెండు నిమిషాల తర్వాత వెళ్లిపోయిన కేసీఆర్

అసెంబ్లీ సమావేశాల తొలిరోజు దివంగత మాజీ ఎమ్మెల్యేలు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, కొండా లక్ష్మారెడ్డిలకు సంతాప తీర్మానాలను సభలో ప్రవేశపెట్టారు. అనంతరం సభ్యులు సంతాపం తెలిపారు. సంతాప తీర్మానాల అనంతరం కేసీఆర్ సభ నుంచి వెళ్లిపోయారు. మాజీ సీఎం కేసీఆర్ ఈ రోజు సభలో ఉన్నది కేవలం రెండు నిమిషాలు మాత్రమే.



# అధ్యక్షా.. 5 రోజులే!

## కృష్ణా జలాలే లక్ష్యంగా అసెంబ్లీ!

- పీపీటీకి సిద్ధమైన రాష్ట్ర సర్కారు మంత్రులంతా ఉండాలన్న సీఎం
- కౌంటర్ కు సిద్ధం కావాలని పిలుపు
- పీపీటీకి చాన్స్ ఇవ్వాలన్న బీఆర్ఎస్
- గ్రేటర్ విలీనంపైనా చర్చించే చాన్స్
- 32 అంశాలపై చర్చిద్దామన్న బీజేపీ
- 15 అంశాలపై డిస్కషన్ చేద్దామన్న బీఆర్ఎస్

వివరాలు 2లో..

### సమయం సరిపోదు... 15 రోజులు కావాలి



- బీఏసీ సమావేశానికి హాజరైన హరీశ్ రావు
- రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని వ్యాఖ్య
- వారం రోజుల్లో అన్ని సమస్యలపై చర్చించడం సాధ్యం కాదన్న హరీశ్
- అసెంబ్లీ సమావేశాలు ఎక్కువ రోజులు జరపాలని సూచన

## అదిగదిగో శాంతి ఒప్పందం

యుద్ధ విరమణకు చేరువలో రష్యా, ఉక్రెయిన్: ట్రంప్
విలేకరుల సమావేశంలో జెలెన్‌స్కీ, ట్రంప్



పామ్ బీచ్: నాలుగేళ్లుగా సాగుతున్న యుద్ధానికి తెరదించేలా శాంతి ఒప్పందం కుదుర్చుకునేందుకు రష్యా, ఉక్రెయిన్ ప్రస్తుతం మునుపెన్నడూ లేనంత చేరువగా వచ్చాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. అయితే డాన్‌బాస్ ప్రాంతం వంటి కొన్ని అంశాలపై సంప్రదింపులు సంక్లిష్టంగా ఉన్నాయని.. చర్చలు విఫలమయ్యే


వివరాలు 2లో..

పాక్ ఆర్మీపై బలూచిస్థాన్ సాయుధుల మెరుపుదాడులు...
## 15 మంది సైనికుల మృతి



- బలూచిస్థాన్‌లో భీకర దాడులు
- పలు ప్రాంతాల్లో సైనిక స్థావరాలే లక్ష్యం
- దాడులకు బాధ్యత వహించిన బీఎల్ఏ, బీఎల్ఎఫ్, బీఆర్జీ సంస్థలు
- సీపెక్ మార్గంలో సైనిక వాహనంపై రిమోట్ కంట్రోల్ బాంబు దాడి
- బలూచిస్థాన్ స్వాతంత్ర్యం కోసమే దాడులని ప్రకటించిన బలోచ్ గ్రూపులు

వివరాలు 2లో..



## చొరబాటుదారుల్ని ఏరివేసే వారినే ఎన్నుకోండి

అస్సాం ప్రజలకు అమిత్‌షా విజ్ఞప్తి

- అసోంలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడిన అమిత్ షా
- బంగ్లాదేశీయులు ఇక్కడి వారిపై బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆగ్రహం
- అలాంటి వారిని కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకుగా భావిస్తోందని ఆరోపణ

గువాహటి: చొరబాటుదారుల్ని ఏరివేసే ప్రభుత్వాన్నే ఎన్నుకోవాలని అస్సాం ప్రజలకు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా విజ్ఞప్తి చేశారు. వచ్చే ఏడాది మార్చి-ఏప్రిల్‌లలో అస్సాంలో జరగబోయే శాసనసభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఈ మేరకు పిలుపునిచ్చారు. గువాహటిలో, నాగావ్ జిల్లాలో పలు అభివృద్ధి పనుల్ని సోమవారం ప్రారంభించిన అనంతరం ఆయన ప్రసంగించారు. బోర్డువాలో జరిగిన మరో సభలో మాట్లాడారు. పదేళ్ల భాజపా పాలనలో అస్సాం అభివృద్ధి చెందిందని, మరో ఐదేళ్లు కూడా అధికారమిస్తే చొరబాటుదారుల్లో ప్రతి ఒక్కరినీ గుర్తించి వెనక్కి పంపిస్తామని చెప్పారు.

వివరాలు 2లో..

## ఆలయాలకు వైకుంఠ ఏకాదశి శోభ.. భక్తుల సందడి

వైకుంఠ ఏకాదశి సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోని ఆలయాల్లో సందడి నెలకొంది. తెల్లవారుజాము నుంచే భక్తులు శ్రీమహా విష్ణువు దర్శనానికి తరలివస్తున్నారు. ఉత్తర ద్వార దర్శనాలు చేసుకుంటున్నారు. తిరుమల శ్రీవారి ఆలయంలో తెల్లవారుజామునే ఉత్తర ద్వారాన్ని తెరిచారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకుంటున్నారు. విజయవాడ కనకదుర్గ ఆలయం, యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆలయంలో ఘనంగా వైకుంఠ ద్వార దర్శనం వేడుక ప్రారంభమైంది. ఉత్తర ద్వార దర్శనానికి భారీగా భక్తులు తరలివచ్చారు. గరుడ వాహనంపై శ్రీరామచంద్రస్వామి వారు,

వివరాలు 2లో..



## పాలమూరుపై కక్ష.. కాళేశ్వరానికి రూ.లక్ష కోట్లు

రూ.27 వేల కోట్లు ఖర్చు చేసిన ఏడేళ్లకు డీపీఆర్ పంపారు
హరీశ్‌రావు తీరు గోబెల్స్ కూడా సిగ్గుపడేలా ఉంది: ఉత్తమ్



“ఉమ్మడి పాలమూరు జిల్లాపై గత భారాస ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరించింది. పదేళ్ల కాలంలో పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తి చేయలేదు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మాత్రం రూ.లక్ష కోట్లు వ్యయం చేశారు” అని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. సోమవారం శాసనసభలోని మంత్రి ఛాంబర్‌లో విలేకరులతో ఆయన మాట్లాడారు. ‘ఉమ్మడి పాలమూరు, నల్గొండ, ఖమ్మం జిల్లాలకు కాంగ్రెస్ అన్యాయం చేస్తోందంటూ

వివరాలు 2లో..

## ‘పాలమూరు’ను రేవంత్ కావాలనే పక్కన పెట్టారు



పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తయితే.. కేసీఆర్‌కు మంచి పేరొస్తుందని, తన పాత బాస్ చంద్రబాబుకు కోపం వస్తుందనే కారణంతో.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కావాలనే పాలమూరు ప్రాజెక్టును పక్కన పెట్టారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. అసెంబ్లీలోని భారాస శాసనసభాపక్ష కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు.

వివరాలు 2లో..

## తిరుమల చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి...

స్వాగతం పలికిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

- వైకుంఠ ఏకాదశి
- తిరుమల విచ్చేసిన తెలంగాణ సీఎం
- కుటుంబ సమేతంగా వైకుంఠ ద్వార దర్శనం చేసుకోనున్న రేవంత్ రెడ్డి



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం తిరుమల క్షేత్రానికి చేరుకున్నారు. ఆయనకు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, టీటీడీ అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌ను చైర్మన్ శాలువాతో సత్కరించి, శ్రీవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యురాలు పనబాక లక్ష్మి, ఏపీ మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్ కూడా పాల్గొన్నారు. (మంగళవారం) ఉదయం తన కుటుంబ సభ్యులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి శ్రీవారిని దర్శించుకోనున్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయన వైకుంఠ ద్వార దర్శనం చేసుకోనున్నారని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. కాగా, సీఎం రేవంత్ రెడ్డి రేపు సాయంత్రం హైదరాబాద్ తిరిగి వస్తారు. ఎల్లుండి నుంచి అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతారు.

# అధ్యక్షా ఐదు రోజులే.!కృష్ణా జలాలే లక్ష్యంగా అసెంబ్లీ

కృష్ణా జలాల్లో వాటాలు, ఒప్పందాలే లక్ష్యంగా ఈ సారి అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి.జనవరి 2 నుంచి 7 వరకు సెషన్ నిర్వహించనున్నట్టు వెల్లడించింది. జనవరి 4న సెషన్ ఉండబోదని తెలుస్తోంది. కృష్ణాలోని 811 టీఎంసీల జలాల్లో ఏపీకి 12 టీఎంసీలు, తెలం గాణకు 299 టీఎంసీలు చాలని సంతకం పెట్టి మన రాష్ట్రానికి మరణశాసనం రాసింది బీఆర్ఎ స్ సర్కారు అని, అప్పటి సీఎం కేసీఆర్, నీళ్ల మంత్రి హరీశ్ అని ప్రభుత్వం ఆరోపిస్తోంది. బీఆర్ఎస్ మాత్రం పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి 45 టీఎంసీలు చాలని కేంద్రాని కి లేఖ రాసిందని అంటోంది. 90 టీఎంసీల సాధన కోసం పనిచేయాలని డిమాండ్ చేస్తోంది. జలద్రోహం చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని ఆరోపిస్తోంది. ఈ అంశాలపై చర్చించేందుకు ప్రభుత్వం అసెంబ్లీని సమావేశ పర్చింది.
ఇదే సమయంలో మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో సమావేశమయ్యారు. సెషన్ ముగిసే వరకు ఎట్టి పరిస్థితిలోనూ అసెంబ్లీకి గైర్హా జరు కావద్దని సూచించారు. నీటి వాటాల విషయంలో మంత్రులు అందరూ అలర్ట్ ఉండాలని సూచించారు. బీఆర్ఎస్ ఉనికిని కాపాడుకొనే పనిలో ఉందన్నారు. ప్రతిప క్షాలకు కౌంటర్ ఇచ్చేందుకు అందరూ సిద్ధంగా ఉంటాలన్నారు. పాయింట్ఆఫ్ ఆర్డర్ ముఖ్యమని, అవకాశం కోసం అందరూ ఎదురు చూడాలని సూచించారు. అడిగే ప్రతి అంశానికీ సమాధానం ఇవ్వాలని అన్నట్టు తెలుస్తోంది. ఇదిలా ఉండగా తాము 32 అంశాలపై చర్చించాలని, కనీసం 20 రోజుల పాటు సభ నడపాలని కోరినట్టు జేఎల్పీ
నేత మహేశ్వర్ రెడ్డి చెబుతున్నారు. 15 అంశాలపై చర్చకు బీఏసీలో పట్టుబట్టి నట్టు మాజీ మంత్రి హరీశ్ రావు చెప్పారు. దీంతో పాటు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో కృష్ణ జలాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. ఒక వేళ మంత్రి పీపీటీ ఇస్తే తమకూ చాన్సివ్వాలని బీఆర్ఎ పట్టుబట్టుతోంది. ఇదే క్రమంలో బీజేపీ జీహెచ్ఎంసీ విస్తరణపైనా చర్చించేందుకు సమయం కోరుతోంది. ఏది ఏమైనా ఈ సారి అసెంబ్లీ సమావేశాలు హాట్ హాట్ గా జరిగే అవకాశాలున్నాయి.

# సమయం సరిపోదు... 15 రోజులు కావాలి

తెలంగాణ శాసనసభ శీతాకాల సమావేశాల బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ తరపున మాజీ మంత్రి హరీశ్ రావు హాజరయ్యారు. సభ నిర్వహణపై ప్రభుత్వం ముందు ఆయన పలు కీలక డిమాండ్లు ఉంచారు. ముఖ్యంగా ప్రజల సమస్యలను విస్తృతంగా చర్చించాలంటే అసెంబ్లీ సమావేశాలు ఎక్కువ రోజుల పాటు జరగాల్సిందేనని ఆయన అన్నారు.బీఏసీ సమావేశం అనంతరం హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రస్తుతం అనేక ప్రజా సమస్యలు ఉన్నాయని, వాటన్నింటినీ సమగ్రంగా చర్చించాలంటే కనీసం 15 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాల్సిందేనని బీఆర్ఎస్ డిమాండ్ చేసిందన్నారు. కేవలం వారం రోజుల్లోనే అన్ని అంశాలపై చర్చించడం సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు.
ప్రజా సమస్యలను పక్కన పెట్టి మూడు లేదా నాలుగు రోజుల్లో సభను ముగించడం సరికాదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.మరోవైపు, ప్రస్తుతానికి ఒక వారం రోజుల పాటు సమావేశాలు నిర్వహించేందుకు అంగీకరించినట్లు ప్రభుత్వం తెలిపింది. అయితే, సమావేశాల సమయంలో పరిస్థితులను బట్టి అవసరమైతే మరిన్ని రోజులు పొడిగించే అంశంపై మరోసారి బీఏసీ సమావేశం నిర్వహించి నిర్ణయం తీసుకుంటామని ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు హరీశ్ రావు వెల్లడించారు. దీంతో అసెంబ్లీ సమావేశాలు మొత్తం ఎన్ని రోజులు జరుగుతాయన్న దానిపై ఇంకా పూర్తి స్పష్టత రావాల్సి ఉంది.ఇదిలా ఉండగా, నదీ జలాల అంశంపై సభలో ఇప్పటికే రాజకీయ వేడి మొదలైంది.
ఈ అంశంపై ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వడానికి సిద్ధమవుతుండగా, ప్రతిపక్ష బీఆర్ఎస్ కూడా తమకూ అదే అవకాశం ఇవ్వాలని బీఏసీ సమావేశంలో డిమాండ్ చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులు, నీటి ప్రాజెక్టుల వివరాలను ప్రజలకు వివరించేందుకు తమకు కూడా సమాన అవకాశాలు కల్పించాలని హరీశ్ కోరారు.

## పాక్ ఆర్మీపై బలూచిస్థాన్ సాయుధుల మెరుపుదాడులు...

# 15 మంది సైనికుల మృతి

పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గత కొన్ని వారాలుగా బలోచ్ వేర్పాటువాద సాయుధ గ్రూపులు జరిపిన వరుస దాడుల్లో కనీసం 15 మంది పాకిస్థానీ సైనికులు మరణించారు. ప్రావిన్స్‌లోని కెచ్, పంజ్‌గూర్, తుర్బాత్, సురబ్, నసీరాబాద్ వంటి పలు ప్రాంతాల్లో ఈ దాడులు జరిగాయి. బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ), బలూచిస్థాన్ లిబరేషన్ ఫ్రంట్ (బీఎల్ఎఫ్), బలోచ్ రిపబ్లికన్ గార్డ్స్ (బీఆర్‌జీ) అనే మూడు సంస్థలు ఈ దాడులకు బాధ్యత వహిస్తున్నట్లు సోమవారం స్థానిక మీడియా వెల్లడించింది. డిసెంబర్ 23న కెచ్ జిల్లాలోని తేజాబన్ ప్రాంతంలో పాక్ ఆర్మీ పోస్టుపై తమ ఫైటర్లు దాడి చేసి ఇద్దరు సైనికులను హతమార్చినట్లు బీఎల్ఏ ప్రతినిధి జీయండ్ బలోచ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆటోమేటిక్ ఆయుధాలు, గ్రెనేడ్ లాంచర్లతో ఈ దాడికి పాల్పడినట్లు పేర్కొన్నారు. డిసెంబర్ 25న చైనా-పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ (సీపెక్) మార్గంలో సైనిక వాహనాన్ని లక్ష్యంగా చేసుకొని రిమోట్ కంట్రోల్ బాంబును పేల్చినట్లు తెలిపారు. ఈ ఘటనలో ఆరుగురు సైనికులు చనిపోగా, మరో నలుగురు గాయపడ్డారని వెల్లడించారు. అలాగే, తుర్బాత్‌లో పాక్ సైన్యం వినియోగిస్తున్న కమ్యూనికేషన్ టవర్‌ను ఆదివారం పేల్చివేసినట్లు 'ది బలూచిస్థాన్ పోస్ట్' పేర్కొంది.
మరోవైపు, డిసెంబర్ 27న సురబ్ జిల్లాలోని ఆర్‌సీడీ హైవేపై వాహనాలను అడ్డగించి, సైందక్ మైనింగ్ ప్రాజెక్టుకు చెందిన ట్రక్కులకు భద్రతగా
వస్తున్న కాన్వాయ్‌పై దాడి చేసినట్లు బలూచిస్థాన్ లిబరేషన్ ఫ్రంట్ (బీఎల్ఎఫ్) ప్రకటించింది. ఈ ఘటనలో ఐదుగురు సైనికులు మరణించినట్లు ఆ సంస్థ ప్రతినిధి మేజర్ గ్వాహ్రామ్ బలోచ్ తెలిపారు. నసీరాబాద్ జిల్లాలో శనివారం రాత్రి పాక్ సైనిక కాన్వాయ్‌తో తమ ఫైటర్లకు గంటపాటు ఎదురుకాల్పులు జరిగాయని, ఈ ఘటనలో ఇద్దరు సైనికులు మరణించారని బలోచ్ రిపబ్లికన్ గార్డ్స్ (బీఆర్‌జీ) ప్రకటించింది. బలూచిస్థాన్ స్వాతంత్ర్యం వచ్చేవరకు ఇలాంటి దాడులు కొనసాగిస్తామని ఆ సంస్థ స్పష్టం చేసింది.

# పాలమూరుపై కక్ష.. కాళేశ్వరానికి రూ.లక్ష కోట్లు

- మొదటి పేజి తరువాయి
భారాస నాయకులు, హరీశ్‌రావు పదేపదే దుష్ప్రచారం చేస్తున్నారు. ఆయన తీరు గోబెల్స్ కూడా సిగ్గుపడేలా ఉంది. భారాస ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు 90 టీఎంసీలు ప్రతిపాదించింది. 45 టీఎంసీలు చిన్న నీటి వనరుల్లో పొదుపు, 45 టీఎంసీలు ఏపీ పోలవరం నుంచి గోదావరి మళ్లింపు ద్వారా కృష్ణా జలాల్లో లభించిన వాటా. అదే విధంగా భారాస ప్రభుత్వం జీవో ఇచ్చింది. దాన్నే మేం ప్రస్తావిస్తూ కేంద్రానికి లేఖ రాశాం. పొదుపులో భాగంగా ఉన్న 45 టీఎంసీలకు అనుమతిస్తే పనులు చేపడతామని పేర్కొన్నాం. కానీ, భారాస నాయకులు తప్పుపడుతున్నారు. వాస్తవానికి సుప్రీంకోర్టులో ఏడు టీఎంసీల సామర్థ్యానికే నిర్మాణాలకు అంగీకరించి వచ్చారు. మీ చేతకానితనాన్ని మాపై రుద్దొద్దు. రూ.35 వేల కోట్ల అంచనాలతో ఈ ప్రాజెక్టుకు 2015లో శంకుస్థాపన చేశారు. రూ.27 వేల కోట్లు ఖర్చు చేసిన ఏడేళ్ల తరువాత 2022 సెప్టెంబరులో సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)ను కేంద్రానికి పంపారు. డీపీఆర్‌లో రూ.55 వేల కోట్లు అవసరం అని రాశారు. అలాంటప్పుడు 90 శాతం పనులు పూర్తి చేసినట్లు ఎలా చెబుతున్నారు. వాస్తవానికి ఈ ప్రాజెక్టు పూర్తయ్యేనాటికి అంచనాలు రూ.70 వేల కోట్లకు చేరుకుంటాయి. తట్టెడు మట్టి తీయలేదని కేసీఆర్ అన్నారు. మా ప్రభుత్వం ఇప్పటి వరకు 67 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి, ఏడు లక్షల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు చేసింది. రూ.7 వేల కోట్లు ఖర్చు చేసింది. భారాస ప్రభుత్వం.. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రాజెక్టులపై 11.5 శాతం అధిక వడ్డీకి రుణాలు తెచ్చి పదేళ్లలో రూ.1.83 లక్షల కోట్లు ఖర్చు చేసింది. కాళేశ్వరానికి సీడబ్ల్యూసీ అనుమతులు సాధించిన భారాస నాయకులు 'పాలమూరు'కు ఎందుకు సాధించలేకపోయారు' అని ప్రశ్నించారు.

**మేడిగడ్డ పునర్నిర్మాణానికి కట్టుబడి ఉన్నాం**

'కాళేశ్వరం ఎత్తిపోతల్లోని మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీకి నోటీసు జారీ చేశాం. వారు సానుకూలంగానే స్పందించారు. ఈ బ్యారేజీ పునర్నిర్మాణానికి మేం కట్టుబడి ఉన్నాం. బ్యారేజీల పునరావాస డిజైన్ల సంస్థ ఎంపిక ప్రక్రియ నడుస్తోంది' అని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో పలు చోట్ల చెక్‌డ్యాంలను బాంబులతో పేల్చారన్న ఆరోపణలపై స్పందిస్తూ.."ఇప్పటికే విజిలెన్స్ విచారణకు ఆదేశించాం. నివేదిక అందగానే చర్యలు తీసుకుంటాం" అని పేర్కొన్నారు.

# 'పాలమూరు'ను రేవంత్ కావాలనే పక్కన పెట్టారు

- మొదటి పేజి తరువాయి
'70 ఏళ్ల నాటి పోలవరం ప్రాజెక్టు ఇప్పటికీ పూర్తి కాలేదు. కేసీఆర్ మాత్రం కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిచేశారు. ఇది ఆయన నిబద్ధతకు నిదర్శనం. సీఎం రేవంత్‌రెడ్డి తన అవినీతి, అక్రమాలు బయటపడుతున్నాయన్న అసహనంతో బూతులు మాట్లాడుతున్నారు. నన్ను తిడితే పడతా. కానీ నా తండ్రి కేసీఆర్‌ను తిడితే ఊరుకునేది లేదు. మేడిగడ్డను పేల్చారని ఇంజినీర్లు ఆనాడే ఫిర్యాదు చేసినా.. తాజాగా చెక్‌డ్యాం పేల్చివేతపైనా ఫిర్యాదులొచ్చినా.. ఎందుకు విచారణ చేపట్టడం లేదు?

**దృష్టి మళ్లింపు రాజకీయాలు ఎన్నాళ్లు?**

జీహెచ్ఎంసీని మూడు భాగాలుగా విభజిస్తారన్న ప్రచారం జరుగుతోంది. ఇష్టమొచ్చినట్లు చేస్తే ఊరుకోం. శాంతిభద్రతలు, రాష్ట్ర రక్షణ కోణంలో నిఘా విభాగాల నుంచి ముఖ్యమంత్రికి సమాచారం వస్తుంది. కానీ ఆ సమాచారాన్ని ఎలా తీసుకున్నారనేది అధికారులు ముఖ్యమంత్రికి చెప్పరు. సీఎం అడగరు కూడా. ఈ రోజు ఫోన్ ట్యాపింగ్ చేయడం లేదని ముఖ్యమంత్రి చెప్పగలరా? ఇంకా ఎన్ని రోజులు ఇలా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తారు? ముఖ్యమంత్రి హోదాలో రేవంత్‌రెడ్డి.. శాసనసభలో కేసీఆర్‌ను కలవడాన్ని ఆహ్వానిస్తున్నాం. రాజకీయ ప్రత్యర్థులు ఒకరినొకరు పలకరించుకునేంత సానుకూల వాతావరణం ఉంటే మంచిదే. కానీ ముఖ్యమంత్రి ఇదే సంస్కారాన్ని బయట మాటల్లో కూడా చూపిస్తే బాగుంటుంది' అని కేటీఆర్ పేర్కొన్నారు.

# ఆలయాలకు వైకుంఠ ఏకాదశి శోభ.. భక్తుల సందడి

- మొదటి పేజి తరువాయి
గజ వాహనంపై సీతమ్మ, హనుమత్ వాహనంపై లక్ష్మణస్వామి దర్శనమిచ్చారు.
విశాఖ జిల్లా సింహాచలం పుణ్యక్షేత్రంలో ఉత్తర ద్వార దర్శనం వైభవోపేతంగా ప్రారంభమైంది. సింహాద్రి నాథుడు వైకుంఠ నారాయణుడి అలంకరణలో భక్తులను అనుగ్రహిస్తున్నారు. ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు కుమార్తె అదితి గజపతిరాజు తొలి దర్శనం చేసుకున్నారు. అనంతరం భక్తులకు దర్శనాలు కల్పించారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ప్రభుత్వ విప్ పి.గణబాబు స్వామి వారిని దర్శించుకున్నారు.

**తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు**

వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల శ్రీవారిని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, సినీనటుడు చిరంజీవి, ద
ఆయన కుటుంబ సభ్యులు, నారా రోహిత్ దంపతులు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, క్రికెటర్ తిలక్ వర్మ, సినీ నిర్మాత డీవీవీ దానయ్య, భారత్ బయోటెక్ ఎండీ కృష్ణా ఎల్లా, తితిదే బోర్డు సభ్యురాలు సుచిత్ర ఎల్లా దర్శించుకున్నారు.

## చొరబాటుదారుల్ని ఏరివేసే వారినే ఎన్నుకోండి

- మొదటి పేజి తరువాయి
చొరబాటుదారుల సమస్యకు కాంగ్రెసే కారణమని ఆరోపించారు. ఓటుబ్యాంకు కోసం చొరబాట్లను కాంగ్రెస్ ప్రోత్సహించిందని, అది ఇప్పుడు అస్సాం అస్తిత్వానికి ముప్పుగా మారిందన్నారు.అస్సాం ప్రజల్ని, ఇక్కడి సంస్కృతిని, గుర్తింపును భ్రష్టుపట్టించేలా బంగ్లాదేశీ చొరబాటుదారులు తయారయ్యారని విమర్శించారు. అస్సాంలోనే కాకుండా దేశంలోని ఇతర ప్రాంతాల్లో పాగావేసిన చొరబాటుదారుల్నీ గుర్తించి తరిమేస్తామని ప్రకటించారు. అక్రమ శరణార్థుల కోసం 1983లో చేసిన చట్టంతో చొరబాటుదారులకు చట్టపరమైన రక్షణ లభించిందని, తర్వాత దానిని సుప్రీంకోర్టు కొట్టివేసిందని చెప్పారు. అక్రమ వలసదారుల వ్యతిరేక పోరాటంలో ప్రాణాలు కోల్పోయినవారికి 'శాహీద్ స్మారక్ క్షేత్ర' వద్ద ఆయన నివాళులర్పించారు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌ను అస్సాం నుంచి రాజ్యసభకు రెండుసార్లు పంపినా ఆయన ఏడుసార్లే రాష్ట్రానికి వచ్చారని, మోదీ మాత్రం ఇప్పటివరకు 36సార్లు వచ్చారని తెలిపారు.

# అదిగదిగో శాంతి ఒప్పందం

- మొదటి పేజి తరువాయి
అవకాశాలను ఇప్పటికీ కొట్టిపారేయలేమని పేర్కొన్నారు. ఫ్లోరిడాలో ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆదివారం (అమెరికా కాలమానం ప్రకారం) భేటీ అయ్యారు. 20 పాయింట్ల శాంతి ప్రణాళికపై చర్చించారు. అనంతరం ఇద్దరూ కలిసి విలేకర్లతో మాట్లాడారు. యుద్ధం ముగింపునకు సంబంధించిన చర్చల్లో ఇప్పటికీ కొన్ని విషయాలు ఇబ్బందికరంగా ఉన్న మాట వాస్తవమేనని వారు అంగీకరించారు. రష్యా నియంత్రణలో ఉన్న ఉక్రెయిన్ భూభాగాలను ఆ దేశ ఆధీనంలోనే ఉంచడం, భవిష్యత్తులో మాస్కో మళ్లీ ఆక్రమణకు దిగకుండా ఉక్రెయిన్‌కు భద్రతా హామీలు ఇవ్వడం, రష్యా ఆక్రమించిన జపోరిజియా అణు విద్యుత్కేంద్రం భవిష్యత్తు వంటి అంశాలను ఉదహరించారు. శాంతి ఒప్పందం కుదురుతుందో లేదో మరికొన్ని వారాల్లో తెలుస్తుందని ట్రంప్ పేర్కొన్నారు. యుద్ధం ముగింపు కోసం కృషి చేస్తున్నందుకు ట్రంప్‌నకు జెలెన్‌స్కీ కృతజ్ఞతలు తెలియజేశారు. శాంతికి ఉక్రెయిన్ సిద్ధంగా ఉందని ప్రకటించారు.

# బంగ్లాదేశ్ తొలి మహిళా ప్రధాని ఖలీదా జియా కన్నుమూత

**కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఖలీదా జియా**

**కాలేయ సమస్యలు, డయాబెటిస్, గుండె సంబంధిత వ్యాధులతో సుదీర్ఘ పోరాటం**

**విషాదంలో బీఎన్‌పీ కార్యకర్తలు, అభిమానులు**



బంగ్లాదేశ్ రాజకీయాల్లో ధ్రువతార, ఆ దేశ తొలి మహిళా ప్రధానమంత్రి బేగం ఖలీదా జియా (80) మంగళవారం కన్నుమూశారు. కొంతకాలంగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమె.. చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచినట్లు ఆమె నాయకత్వంలోని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) అధికారికంగా ధ్రువీకరించింది. 80 ఏళ్ల ఖలీదా జియా వృద్ధాప్య సమస్యలతో పాటు పలు తీవ్రమైన వ్యాధులతో బాధపడుతున్నారు. వైద్యుల కథనం ప్రకారం.. ఆమె కాలేయ వ్యాధి, కీళ్ల నొప్పులు, మధుమేహం, గుండె, ఊపిరితిత్తులకు సంబంధించిన సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. కొన్ని వారాలుగా ఆమె ఆరోగ్యం మరింత క్షీణించడంతో ఆసుపత్రిలో ప్రత్యేక నిఘాలో ఉంచి చికిత్స అందించినప్పటికీ ఫలితం లేకపోయింది. బంగ్లాదేశ్ మాజీ అధ్యక్షుడు జియావుర్ రెహ్మాన్ భార్య అయిన ఖలీదా జియా.. తన భర్త మరణానంతరం రాజకీయాల్లోకి వచ్చి దేశాన్ని శాసించారు. మూడు సార్లు ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆమె, బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్య పునరుద్ధరణకు కృషి చేశారు. షేక్ హసీనాతో సాగించిన దశాబ్దాల రాజకీయ పోరు బంగ్లాదేశ్ చరిత్రలో ఒక ప్రధాన ఘట్టం. ఆమె మరణవార్త తెలియగానే బంగ్లాదేశ్ వ్యాప్తంగా ఉన్న బీఎన్‌పీ కార్యకర్తలు, అభిమానులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

# ప్రియుడు మాట్లాడడంలేదని ఇంటర్ విద్యార్థిని బలవన్మరణం

**అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలంలో ఘటన**

**ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని**

**ఆత్మహత్యకు కారణాన్ని సూసైడ్ నోట్‌లో పేర్కొన్న విద్యార్థిని**

అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలంలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థిని తన నివాసంలో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆమె తన ఆత్మహత్యకు గల కారణాలను సూసైడ్ నోట్‌లో పేర్కొంది. ఆమె ఒక యువకుడిని ప్రేమిస్తున్నానని, అతడు లేకుండా జీవించలేనని, అయితే తాను మరొక యువకుడిని ప్రేమిస్తున్నానని భావించి, మొదట ప్రేమించిన వ్యక్తి తనతో మాట్లాడటం లేదని, తన తల్లిదండ్రులకు చెడ్డ పేరు రాకూడదనే ఉద్దేశంతో ఆత్మహత్య చేసుకుంటున్నట్లు లేఖలో రాసింది.ఇదిలా ఉంటే, పుస్తకాలు కొనుగోలు చేయడానికి వెళ్ళిన సమయంలో తమ కుమార్తె ఒక యువకుడితో గొడవ పడటం చూశామని, ఆ సంఘటన తర్వాత ఆమె తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకుందని తల్లిదండ్రులు తెలిపారు. ఈ మేరకు వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు బాలిక మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం బాలిక మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు. బాలిక మృతితో తల్లిదండ్రులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. సహచర విద్యార్థినులు ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

# డెస్క్ జర్నలిస్టులందరికీ పూర్తిస్థాయిలో న్యాయం చేస్తాం

- బస్ పాస్ లతో సహా ఇతర అన్ని సంక్షేమ పథకాలు వారికి వర్తింపజేయిస్తాం
- అవాస్తవాలతో కొందరు తప్పుద్రోవ పట్టిస్తున్నారు
- టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ



**సికె న్యూస్ ప్రతినిధి,హైదరాబాద్ :** జర్నలిస్టుల సంక్షేమం కోసం గత 70 ఏళ్లుగా పాటుపడుతున్న తమ సంఘం డెస్క్ జర్నలిస్టులకు ప్రభుత్వం అన్యాయం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని, బస్ పాస్ లతో సహా అన్ని సంక్షేమ పథకాలను వారికి వర్తింపజేసేందుకు తాము ప్రభుత్వంతో చర్చించి పూర్తి స్థాయిలో న్యాయం చేస్తామని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ భరోసా ఇచ్చారు. డెస్క్ జర్నలిస్టులను ఇతర జర్నలిస్టులను తాము వేరుగా చూడడం లేదని, వారికి కూడా బస్ పాస్ లతో సహా ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటిని తప్పకుండా వర్తింప చేయిస్తామని అన్నారు.ఆదివారం బషీర్ బాగ్ లోని యూనియన్ కార్యాలయంలో జరిగిన (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర ముఖ్యుల సమావేశానంతరం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ, రాష్ట్ర నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

గత 10 ఏళ్ల కాలంలో డెస్క్ జర్నలిస్టులకు కొంతమందికి మాత్రమే అక్రిడేషన్ కార్డులు ఇచ్చారని, కానీ ఇప్పుడు తాము డెస్క్ లో పనిచేసే జర్నలిస్టులందరికీ మీడియా కార్డులు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరికి హెల్త్ కార్డుతో పాటు ఇతర సంక్షేమ పథకాలను వర్తింపజేసేలా కృషి చేస్తామన్నారు. అదేవిధంగా నానాటికి జర్నలిజంలో అడుగంటుతున్న విలువలను పెంపొందించేందుకే కొన్ని కట్టుదిట్టమైన నిబంధనలతో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 252 జీవోను తీసుకొచ్చిందని ఆయన తెలిపారు. ఉనికి చాటుకోవడానికి కొన్ని సంఘాలు, డెస్క్ జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందంటూ గగ్గోలు పెట్టడంలో వాస్తవం లేదని, అబద్దాలు, కల్పితాలతో వాళ్ళు చేస్తున్న అపోహలు నమ్మవద్దని ఆయన జర్నలిస్టులను కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత జర్నలిస్టులకు ఇచ్చిన అక్రిడేషన్ కార్డులు ఎంతవరకు పని చేశాయో, దానికి కారణం ఎవరన్నది ప్రతి జర్నలిస్ట్ కు తెలుసునన్నారు. జర్నలిస్టులను తీవ్ర నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న సంఘాలే నేడు జర్నలిస్టులకు మేలు జరుగుతోందంటే ఓర్చుకోలేకనే రోడ్లపైకి వచ్చి ఆందోళనకు దిగుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుంటే పోరాటం చేసే ఏ సంస్థలకైనా, ఏ సంఘాల కైనా టియుడబ్ల్యూజే మద్దతు ఉంటుందని, అయితే ఆ పోరాటం సహేతుకమైనది అయి ఉండాలన్నారు. 252 జీవో తో 13వేల అక్రిడేషన్ కార్డులు తగ్గుతున్నట్లు ఆందోళన చేస్తున్న సంఘానికి ఎవరు చెప్పారని ఆయన ప్రశ్నించారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రెడిటేషన్ కార్డులు అందేలా చేయడమే టియుడబ్ల్యూజే ప్రధాన ధ్యేయం అన్నారు. 1996 సంవత్సరానికి ముందు ఉమ్మడి రాష్ట్రంలో కేవలం 3 వేల అక్రిడేషన్ కార్డులు మాత్రమే ఉండేవని, అప్పటి తమ సంఘం ప్రభుత్వంతో కొట్లాడి గ్రామీణ విలేకరులందరికీ మండలాల వారీగా అక్రెడిటేషన్లు ఇప్పించిన చరిత్ర తమకు ఉందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 3వేల అక్రెడిటేషన్ లను 12వేలకు పెంచిన ఘనత తమ సంఘానిదేనన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేని విధంగా 23 వేల అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చామని గొప్పలు చెబుకుంటున్న మిత్రులు , పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా అదే సంఖ్యలో అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చారన్న విషయాన్ని మర్చిపోతున్నారని గుర్తు చేశారు. కార్డుల సంఖ్య ముఖ్యం కాదని, ఆ కార్డులతో ఎన్ని సంక్షేమ పథకాలను అమలు చేసారో, వాటి కోసం ఎన్ని ఉద్యమాలు చేసారో చెబితే బాగుంటుందన్నారు. 252 జీవో తెచ్చి జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని విమర్శించడం సరైంది కాదన్నారు. మీడియా అకాడమీ చైర్మన్ ఆధ్వర్యంలో ఏడుగురు ప్రముఖులైన పాత్రికేయులతో కమిటీ ఏర్పాటై, ఐదారుసార్లు సమావేశమై మార్గదర్శకాలు రూపొందించిన విషయం గగ్గోలు చేస్తున్న మిత్రులకు తెలియదా? అని విరాహత్ ప్రశ్నించారు. సమాచార శాఖ కమిషనర్ తో పాటు ఆంధ్రజ్యోతి మాజీ సంపాదకులు కే.శ్రీనివాస్, ది హిందూ పత్రిక పొలిటికల్ ఎడిటర్ రవికాంత్ రెడ్డి, వి6 వెలుగు పత్రిక సీఈవో అంకం రవి, సియాసత్ ఎడిటర్ ఆమెర్ అలీ ఖాన్, ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ నాయకుడు కె.ఎన్.హరి తదితరులతో వేసిన కమిటీ రూపొందించిన నిబంధనల మేరకే 252 జీవో వచ్చిందన్న విషయాన్ని మర్చిపోవద్దన్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనల మేరకు జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల నియమ నిబంధనలు రూపొందించేందుకు సీనియర్ సంపాదకులు రామచంద్రమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటైన కమిటీ సూచించిన సిఫార్సులను అప్పటి మీడియా అకాడమీ చైర్మన్ ఎందుకు అమలు చేయలేదని ఆయన ప్రశ్నించారు. రామచంద్ర మూర్తి కమిటీ సిఫార్సులకు భిన్నంగా తీసుకువచ్చిన 239 జీవో తో జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుంటే అప్పటి మీడియా అకాడమీ చైర్మన్, ఆయన సంఘం ఎందుకు నోరెత్తలేదన్నారు. ఆ జీవోతో చిన్న మధ్య తరహా పత్రికలకు, ఉర్దూ పత్రికలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. దాదాపు 4500అక్రెడిటేషన్ కార్డులు తొగించబడ్డాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పోరాటాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో, తెలంగాణకు చెందిన యాజమాన్యాలు స్థాపించిన రెండు ప్రధాన పత్రికలకు అక్రెడిటేషన్లను అడ్డుకున్నది ప్రస్తుతం ఆందోళన చేస్తున్న సంఘమేనని విరాహత్ ఆరోపించారు. ఆ విషయంలో ప్రెస్ కౌన్సిల్ ను ఆశ్రయించి, ఆ పత్రికలకు న్యాయం చేసిన ఘనత తమ సంఘనిదే అని ఆయన గుర్తుచేసారు. అయితే గతంలో రాష్ట్రంలో జారీచేసిన దాదాపు 3 వేల అక్రెడిటేషన్ కార్డులు జర్నలిజం వృత్తితో సంబంధం లేని వారి చేతుల్లో ఉన్నట్లు తమ సంఘానికి అందిన ఫిర్యాదుల్లో తేలిందన్నారు. అడ్డదారుల్లో అక్రెడిటేషన్లు పొందిన వారే జర్నలిస్టులుగా చలామణి అవుతూ, ఇసుక వ్యాపారులను, రైస్ మిల్లర్లను, బిల్డర్లను, ఇతర వ్యాపారులను బెదిరిస్తూ పోలీసులకు చిక్కారని, వారిపై కేసులు నమోదు కావడం జర్నలిజం విలువలను మంటగలిపిందన్నారు. జర్నలిస్టులకు అన్యాయం జరుగుతోందంటూ ఆందోళనకు దిగిన ఆ సంఘం రాష్ట్ర కీలక నాయకుని కుటుంబ సభ్యులు నలుగురు మీడియా ఏజెన్సీ పేరుతో అక్రిడేషన్ కార్డులు పొందారని, అదే సంఘానికి చెందిన మరో రాష్ట్ర నాయకుని కుమారుడు యాదాద్రి భువనగిరి జిల్లా లోని ఓ గ్రామ సర్పంచ్ గా వ్యవహరిస్తున్నప్పటికీ, అతనికి జర్నలిస్టు అక్రిడేషన్ కార్డు ఇవ్వడంపై తమ సంఘం ఆందోళన చేసి ఆ కార్డును రద్దు చేయించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో పనిచేసే బాయ్ కి కూడా ఓ పత్రికా బ్యూరో కార్డు అందించడం సిగ్గుచేటన్నారు. ఇలాంటి పద్ధతుల్లో అక్రెడిటేషన్ కార్డులు దుర్వినియోగం కాకుండా ఉండేందుకు, వాటికీ గౌరవం దక్కించే ఉద్దేశంతోనే కొన్ని కట్టుదిట్టమైన నిబంధనలతో 252 జీవో ను తెచ్చారని ఆయన పేర్కొన్నారు. అక్రెడిటేషన్ కార్డులతో రిపోర్టర్లకు, డెస్క్ జర్నలిస్టులకు ఇంతకాలం ఏలాంటి ప్రయోజనం చేకూరలేదని, కనీసం ఇప్పుడైనా సంక్షేమ పథకాల కోసం ప్రభుత్వం పై ఒత్తిడి పెంచి, అక్రెడిటేషన్, మీడియా కార్డులు పొందే వర్కింగ్ జర్నలిస్టులందరికీ ప్రయోజనాలు చేకూర్చేందుకు కార్యాచరణ రూపొందిస్తామన్నారు. 252 జిఓ లో ఉన్న కొన్ని లోటు పాట్లను తాము గుర్తించామని, వాటిని సవరించేందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు ఆయన స్పష్టం చేసారు. ఏది ఏమైనా అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు, మీడియా కార్డులు అందించేందుకు తమ సంఘం తీవ్రంగా కృషి చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ మాట్లాడుతూ ఇటీవల తమ సంఘం సమాచార శాఖ కమిషనర్ కార్యాలయం ముందు రెండు వేల మంది జర్నలిస్టులతో నిర్వహించిన మహా ధర్నాతో ప్రభుత్వం దిగివచ్చి యుద్ధప్రాతిపదికన జీవో జారీ చేసిందన్నారు. అయితే ఆస్తిత్వం కోసం, ఉనికిని చాటుకోవడానికి ఒక సంఘం తమ సంఘ జాతీయ నాయకుడిపై దుష్ప్రచారం చేస్తూ అలజడి సృష్టించడం సహించరానిదన్నారు. ఇప్పటివరకు తెలుగు రాష్ట్రాల్లో వర్కింగ్ జర్నలిస్టులకు అందిన సంక్షేమ పథకాలన్నీ తమ సంఘం పోరాట ఫలితమేనన్నారు. ఈ విలేకరుల సమావేశంలో టీయుడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్లూరి రాములు, ఉపాధ్యక్షుడు గాడిపల్లి మధు, కార్యదర్శులు కె. శ్రీకాంత్ రెడ్డి, వరకాల యాదగిరి, జి. మధు గౌడ్, కోశాధికారి యం.వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏ. రాజేష్, తెలంగాణ చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్షుడు యూసుఫ్ బాబు, హెచ్.యూ.జే అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ప్రధాన కార్యదర్శి గా చేగుంట తోడుపునూరి రాజు



**డిసెంబర్ 29 ( సీ కే న్యూస్ ) చేగుంట :**, చేగుంట మండలం, తెలంగాణ రాష్ట్ర కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గా, చేగుంట గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ మెంబర్, మెదక్ జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షులు శ్రీ తోడుపునూరి రాజు ఎన్నికైనారు. ఆదివారం నాడు హైదరాబాద్ లోని కెమిస్ట్ భవనం లో జరిగిన 33 జిల్లాల, 48000 ( నలభై ఎనిమిది వేయిల)మెడికల్ షాపులు గల తెలంగాణ రాష్ట్ర స్థాయి టిటిసిడిఏ ఎన్నికలు నిర్వహించింది. ఈ ఎన్నికలలో టిటిసిడిఏ అధ్యక్షులుగా కొత్తపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా తొడుపునూరి రాజు, కోశాధికారిగా పెండం కృష్ణ కుమార్ లు గెలుపొందినారు. మెదక్ జిల్లా కు చెందిన కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షులు గెలుపొందడంతో, ఉమ్మడి మెదక్ జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ సోదరులు అందరు హర్షం వ్యక్తం చేశారు.

## నేరడ గ్రామములో ఇందిరా మహిళ శక్తి లో భాగంగా

- ఇందిరా మహిళ డైరీ అవగాహన సదస్సు
- ఏపిఎంనాగ పుల్లారావు అధ్యక్షతననిర్వహించటం జరిగినది



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :**ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ శ్రీ దూసరి నేతాజీ %ణ=ణూ% అడిషనల్ పిడి శ్రీ మతి జయశ్రీ మేడంగారు హాజరైనారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ అడిషనల్ పిడి జయశ్రీ మేడం గారు మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా మన మధిర నియోజకవర్గంలో చేపట్టిన ఇందిరా మహిళ డైరీ పథకాన్ని ప్రతి ఒక్క మహిళా సంఘం సభ్యురాలు ఉపయోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు ఈ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టినారు కావున ప్రతి ఒక్క మహిళ సంఘ సభ్యురాలు ఈ పథకంలో సభ్యులుగా చేరి సబ్సిడీతో కూడినటువంటి రెండు గేదెలను ప్రతి ఒక్కరికి ఇవ్వడం జరుగుతుంది అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ గేదల కోసం ఉపాధి హామీపథకం ద్వారా షెడ్లు నిర్మించుకోవాలని సూచించడం జరిగినది ఇందిరా డైరీ గురించి ప్రతి సభ్యురాలు అర్థమయ్యే విధంగా వివరించడం జరిగినది

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ శ్రీ డి నేతాజీ గారు మాట్లాడుతూ మన గ్రామంలో ఉన్న ప్రతి మహిళ ఆర్థిక అభివృద్ధి సాధించాలని ప్రతి మహిళా సంఘ సభ్యురాలు పొదుపు, అప్పులు క్రమం తప్పకుండా చెల్లించాలని మహిళా సంఘాల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకాన్ని మన గ్రామ మహిళా సంఘ సభ్యులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని,%ాజు=ా% కార్యక్రమాలన్నీ సక్రమంగా ప్రతినెలా క్రమం తప్పకుండా అమలు చేసిన మహిళా సంఘాలకు తన సొంతంగా వెయ్యి రూపాయలు ప్రతినెల ప్రోత్సాహంగా అందిస్తానని ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా సంఘ భవనం నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని మార్చి 8న జరిగే మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించుకుందామని తెలియజేయడం జరిగినది

%ూ్రావీ% నాగ పుల్లారావు మాట్లాడుతూ గ్రామంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలని అందుకు ఆర్థిక సహాయము అప్పుగా రెండు లక్షల వరకు ఇవ్వడం జరుగుతుందని అలాగే కోళ్ల పెంపకం చేపట్టాలని

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా తయారు చేసినటువంటి పదార్థాలకు ,వస్తువులకు మార్కెటింగ్ సౌకర్యం మన ఖమ్మంలో మహిళా మార్ట్ ద్వారా అందిస్తామని తెలియజేయడం జరిగినది

ఈ కార్యక్రమానికి గ్రామములో ఉన్నటువంటి మహిళా సంఘ సభ్యులు

గ్రామ ఉప సర్పంచ్ శ్రీ కోట ముత్తయ్య (బాల యేసు ) గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంకేన నాగేశ్వరరావు గ్రామ పెద్దలు చెవుల తిరుపతి రావు బాబు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు

గ్రామపంచాయతీ సెక్రెటరీ శ్రీ అర్జున్ ఆరోగ్య సిబ్బంది డాక్టర్ సోయల్ ఏఎన్ఎం పద్మావతి , ఆశా కార్యకర్తలు మరియమ్మ గారు కృష్ణమ్మ గారు

ఐకెపి సిబ్బంది

సీసీలు కే నాగమణి జి భాస్కర్ గారు నరేందర్ రెడ్డి సావిత్రి %ూూా% రాజు షేక్ హసీనా తదితరులు పాల్గొన్నారు

## కలెక్టర్కు వినతిపత్రం అందజేసిన గొర్రెల పెంపకం జీవనాధారం కుటుంబ సభ్యులు.

- జిల్లా అధ్యక్షులు దేశబోయిన సూర్యనారాయణ సమక్షంలో.



**సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 29.** జిల్లాలో గొర్రెల పెంపకమే జీవనాధారం గా వేలాది కుటుంబాలు వృత్తిపై ఆధారపడి జీవించుచున్నారు ప్రభుత్వ సీజన్ వారీగా వచ్చే వ్యాధులను గుర్తించి సంవత్సరానికి నాలుగు సార్లు మరియు మూతి పుండు వాపు , డెక్క వాపు రోగాలు మందులను సప్లై చేయాలని.

గ్రామాల్లో కుక్కల దాడుల్లో పకృతి వైపరీత్యాల వలన వేలాది గొర్రెలు మరణించినవి నష్టపోయిన వృత్తిదారులకు జిల్లా కలెక్టర్లు ఫిర్యాదు చేసిన ఎలాంటి నష్టపరిహారం ఇవ్వలేదు ఆ కుటుంబాలు ప్రభుత్వ ఆదరణ నోచుకోక రోడ్డున పడ్డాయి ఉచితంగా గొర్రెలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని.

ప్రమాదవశాత్తును మరణించిన గొర్ల పెంపకం దారులకు 10 లక్షలు ఎక్సిగేషన్ అమలు చేయాలని.

పదవి కాలం ముగిసిన సంవత్సరాలు గడుస్తున్న గొర్రెల పెంపకాల సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని.

కేంద్ర ప్రభుత్వం %చీ .ా .వీ% స్కీములో నిబంధనను సరళతరం చేయాలని.

సన్నా చిన్నకారు రైతులకు వంద నుండి 400 యూనిట్ల వరకు 50% సబ్సిడీతో గొర్రెలను పంపిణీ చేయాలని.

యాదాద్రి జిల్లా కలెక్టర్ గారికి సోమవారం నాడు గ్రీవెన్స్ డే లో సమస్యలతో కూడిన వినతి పత్రము అందజేసినాము.

ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు దేశబోయిన సూర్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు జల్లి నరసింహులు జిల్లా ప్రధాన కార్యదర్శి సోమ రమేష్ ,జహంగీర్ యాదవ్, జూకంటి ఉప్పలయ్య, చుక్కల బాలయ్య ,అబ్బ సాయిలు ,గాజుల చంద్రయ్య తదితరులు కలెక్టర్కు ఇచ్చిన వినతి పత్రం కార్యక్రమంలో పాల్గొన్నారు

# క్రైస్తవ మాసం పురస్కరించుకొని ఘనంగా క్రిస్మస్ వేడుకలు




**సీకే న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎం)మండలం ప్రతి సంవత్సరం క్రైస్తవ సమాజాన్ని గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న క్రిస్మస్ వేడుకలు మండలంలో ఏర్పాటు చేశారు.అదేవిధంగా ఆత్మకూర్ మండలంలోను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మన జిల్లా కలెక్టర్ జిల్లా మైనార్టీ కార్పొరేషన్ అధినములో మన మండల పరిధిలోని వివిధ గ్రామలోని చర్చి పాస్టర్స్ కలిసి నేడు క్రీస్మస్ వేడుకలును నిర్వహించుకోవడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలొ పాస్టర్స్ రెవ.ఇస్సాక్ పీటర్ పాస్టర్.పౌల్,పాస్టర్ దావిదు,చిన్న బాబు,దానియేల, ఆనందం,సొలొమోన్,ఆనంద్ పాలుగోన్నారు,స్థానిక వివిధ పార్టీల మండల్ నాయకులు స్థానిక సర్పంచ్ ధనలక్ష్మి చందర్ గౌడ్,మాజీ సర్పంచ్ జన్నాయి కోడె.నాగేష్, పూర్ణ చందర్ రాజు,ఉప్పలయ్య వివిధ గ్రామాల సర్పంచ్ లు మండలంలొని అధికారులు ఎం పి డి ఓ రాములు నాయక్,డీ టి ఆర్ ఐ మల్లికార్జున్,జిపిఒ యాదయ్య పాల్గొన్నారు నాయకులు,అధికారులు క్రైస్తవ మిత్రులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.రెవ ఇస్సాక్ పిటర్ క్రిస్మస్ సందేశాన్ని అందించారు.ప్రతి మనిషి చెడు మార్గాల ను,చెడు అలవాట్లను విడిచిపెట్టి ప్రవర్తనను దిద్దుకొని,మనసు మార్చుకొని,న్యాయమైన,సత్యమైన మార్గములో బ్రతుకాలని,ప్రేమ,దయ,కరుణ,క్షమా దయా గుణం యేసయ్య సందేశం,యేసు ప్రభు ఉద్దేశం ఆయన బోధించాడు యేసు ప్రభు బొదలు వాటిణీ వాటిని పాటించినప్పుడే నిజమైన క్రిస్మస్,యేసు ప్రభువుకు నిజమైన నివాళీ ప్రభుత్వం,ప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లాలి అని పాస్టర్స్ ప్రార్థన చేశారు.కేక్ కట్టింగ్ అనంతరం వచ్చిన వారకి.అందరిఖీ భోజనాలు ఏర్పాటు చేశారు.

## దిశ క్యాలెండర్ ఆవిష్కరించిన చింతకాని సబ్ ఇన్స్పెక్టర్ వీరేందర్.




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :**చింతకాని మండల కేంద్రంలో సోమవారం నాడు దిశ నూతన సంవత్సర క్యాలెండర్ ను సబ్ ఇన్స్పెక్టర్ న్ వీరేందర్ ఆవిష్కరించి మాట్లాడుతూ వార్తల సేకరణలో డైనమిక్ ఎడిషన్స్ తో దేశ నలుమూలాలలో మినిట్ టు మినిట్ వార్తల సేకరణలో ముందుంటూ ప్రజల దృష్టిని ఆకర్షించేలా వార్తలు ప్రసారం చేస్తూ మునుముందు మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు అలాగే దిశ యాజమాన్యానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండల దిశ రిపోర్టర్ ఎన్నబోయిన సురేందర్,మెట్రో ఉదయం రిపోర్టర్ గంటల తిరుమలా చారి,ప్రజా దర్బార్ రిపోర్టర్ గడ్డం విజయ్,హెడ్ కానిస్టేబుల్ రాములు,వెంకటేశ్వర్లు,గజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సిపి ని కలిసి నితిపత్రం అందజేసిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా జరిగిన గొడవల్లో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పై పెట్టిన అక్రమ కేసులు పోలీసులు పక్షపాత వైఖరి లేకుండా చర్యలు తీసుకోవాలని ఖమ్మం సిపి ని కలిసి వినతి పత్రం అందజేసిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మరియు మధిర నియోజక టిఆర్ఎస్ నాయకులు. తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్ట్ ఇంతియాజ్ ను పరమార్శించిన టీ జె యు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు షానూర్




సి కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :ఇటీవల రోడ్డు ప్రమాదం లో గాయపడిన జర్నలిస్ట్ ఎండీ ఇంతియాజ్ అహ్మద్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జర్నలిస్ట్ ఇంతియాజ్ త్వరగా కోలుకోవాలని భగవంతుడుని కోరుకున్నారు.

వారితోపాటు ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఖాజా ఫసి ఒద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చింతకాని మండలం లో నూతన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల మంజూరు.

- తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు తెలియజేసిన చింతకాని మండల ప్రజలు.




GOVERNMENT OF TELANGANA
ABSTRACT

HM&FW Department – Establishment of new Government Nursing College at Chintakani Mandal, Khammam District - Administrative Sanction – Orders – Issued.

HEALTH, MEDICAL & FAMILY WELFARE (C1) DEPARTMENT

G.O.Ms.No.232 Dated.29-12-2025.
Read the following:

From the Director of Medical Education,TG, Hyderabad, Lr.Rc.No.10046/DME(Acad.)/2025, dated.21.8.2025.

*****

ORDER:

1. In the reference read above, the Director of Medical Education, TG, Hyderabad proposed to establish a new Government Nursing College at Chintakani Mandal, Khammam District.
2. After careful examination of the matter, Government hereby accords administrative sanction for establishment of a new Government Nursing College at Chintakani Mandal, Khammam District with an amount of Rs.29.00 crore (Rupees twenty nine crores only) as one time non-recurring expenditure towards civil works, equipment and furniture.
3. Government hereby issue Essentiality Certificate to the Director of Medical Education, Telangana, Hyderabad for establishment of new Government Nursing College at Chintakani Mandal, Khammam District, to start four year B.Sc. (Nursing) Degree course, with an intake capacity of (60) sixty seats year, subject to obtaining affiliation from Kaloji Narayana Rao University of Health Sciences, Warangal and clearance from the Indian Nursing Council, New Delhi.
4. The civil works construction and procurement of equipment & furniture are entrusted to Telangana Medical Services and Infrastructure Development Corporation (TGMSIDC).
5. The expenditure sanctioned in Para-(2) above shall be meet under the Head of Account: 4210-01-110-25-(31)-Construction of buildings for new nursing colleges 530-531.
6. "The Director of Medical Education, TG, Hyderabad / Managing Director, TGMSIDC, Hyderabad shall take further necessary action in the matter accordingly.
7. This order is issued with the concurrence of Finance (EBS.V)Department vide their U.O.No.3289533/228/A2/EBS.V-M&H/2025, dated.15/9/2025.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

Dr. CHRISTINA Z. CHONGTHU
SECRETARY TO GOVERNMENT

To
The Director of Medical Education, TG, Hyderabad.
The Managing Director, TGMSIDC, Hyderabad.
The Registrar, KNRUHS, Warangal.
The District Magistrate & Collector, Khammam District.
Copy to:
Secretary, Indian Nursing Council, combined Councils building, Kotla Road, Temple Lane, New Delhi-110 002.
Account General, TG, Hyderabad.
Director of Works & Account, TG, Hyderabad.
Finance (EBS.V M&H) Dept.
Finance (HRM.I) Dept.
Finance (HRM.VII) Dept.
P.S to Secretary to Hon'ble C.M.
PS to Dy.C.M.(Finance, Planning & Energy).
PS to Minister(HM&FW).
P.S to Secretary to Govt., (HM&FW).
Sc/Sf.

//FORWARDED::BY ORDER//
SECTION OFFICER.

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :చింతకాని మండలం లో నూతనంగా ప్రభుత్వ నర్సింగ్ కళాశాల స్థాపనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. ఈ కళాశాల నిర్మాణానికి గాను రూ. 29.00 కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగింది. ఈ కళాశాలలో బీ.ఎస్సి (నర్సింగ్) కోర్సు ప్రారంభించి, ప్రతి సంవత్సరం 60 మంది విద్యార్థులకు ప్రవేశాలు కల్పించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన వైద్య విద్య అందుబాటులోకి రావడంతో పాటు, చింతకాని మండలం అభివృద్ధికి మరింత ఊతం లభించనుంది. ఈ చారిత్రక నిర్ణయానికి ప్రత్యేక చొరవ తీసుకుని, చింతకాని మండల ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కి చింతకాని మండల ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసిన మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ %డ% చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు.

## తిమ్మినేనిపాలెం గ్రామంలో 62 లక్షల నిధులు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :తిమ్మినేనిపాలెం గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో రూ. 62 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం విజయవంతంగా చేపట్టడం జరిగింది.

ఈ అభివృద్ధి పనులకు రూ. 62 లక్షల నిధులు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ భట్టి విక్రమార్క మల్లు కి గ్రామ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

ఈ రోడ్డు గ్రామాభివృద్ధికి, ప్రజల సౌకర్యానికి ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు %డ% మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్కే అబ్దుల్ నబీ, నాగులవంచ వ్యవసాయ సహకార సంఘ మాజీ సొసైటీ డైరెక్టర్ ఆళ్ల శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు నెల్లూరు రమేష్, దమ్మాలపాటి వీరయ్య, వంకాయలపాటి వెంకటరమణ, కొమ్ము చిన్నప్ప, కొమ్ము లక్ష్మి, ఏఈ రఘు తదితరులు పాల్గొన్నారు

## ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామివారి తెప్పోత్సవం.

### హంస వాహనంపై గోదావరిలో జలవిహారం- ముక్కోటి మహోత్సవాల్లో అపురూప ఘట్టం...

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),డిసెంబర్ 29,భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో తరతరాలుగా వైభవంగా నిర్వహిస్తున్న వైకుంఠ ముక్కోటి ఏకాదశి అధ్యయన మహోత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం నిర్వహించిన శ్రీ స్వామివారి తెప్పోత్సవం భక్తుల హృదయాలను పరవశింపజేసింది. దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాచల క్షేత్రంలో పవిత్ర పావన గౌతమీ గోదావరి నదీ తీరంలో జరిగిన ఈ జలవిహార వేడుక ఆధ్యాత్మిక శోభను, సంప్రదాయ వైభవాన్ని ఉట్టిపడేలా చేసింది.

ఉదయం నుంచే ఆలయంలో ఉత్సవ వాతావరణం నెలకొంది. ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా ఉత్సవ మూర్తులకు విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, ప్రత్యేక ఆరాధనలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణలు, భాజా –%భజంత్రీల మంగళ వాయిద్యాల నడుమ శ్రీ సీతారామచంద్ర స్వామివారిని పల్లకీలో ఊరేగింపుగా గోదావరి నదీ తీరానికి తీసుకువచ్చారు. మార్గమధ్యంలో భక్తులు "శ్రీరామ జయరామ", "జగదభిరామ జానకిరామ" నామస్మరణలతో జయజయధ్వానాలు చేశారు.

గోదావరి నదీ తీరంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికను పుణ్య జలాలతో సంప్రోక్షణ చేసి, ఆలయ అర్చకులు గోదావరి నదికి చీర, పసుపు, కుంకుమలతో హారతి సమర్పించారు. అనంతరం విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించిన హంస వాహనంపై శ్రీ సీతారామచంద్ర స్వామివారు సీతాదేవి, లక్ష్మణ స్వామి సమేతంగా జలవిహారానికి బయలుదేరారు. వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నాదం, భక్తుల నామస్మరణల నడుమ స్వామివారు గోదావరిలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ అపురూప, కమనీయ దృశ్యాన్ని తిలకించిన భక్తజనం తన్మయత్వానికి లోనయ్యారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కళ్ళు మెరిమెట్లు గొలిపే బాణాసంచా ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గోదావరి



జలాలపై ప్రతిబింబించిన రంగురంగుల వెలుగులు వేడుకకు మరింత శోభను చేకూర్చాయి. నదీ తీరంలోని కుటుంబ సమేతంగా కూర్చొని భక్తులు ఈ వేడుకను కనులారా తిలకించారు. అశేష భక్తజన సందోహంతో గోదావరి పరివాహక ప్రాంతం జనసంద్రంగా మారింది.

గోదావరి ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకకు మరింత వైభవాన్ని చేకూర్చాయి. సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ కార్యక్రమాలు వేడుక ప్రత్యేకతను చాటాయి.

భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు, జిల్లా యంత్రాంగం సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాయి. భద్రత, రవాణా నియంత్రణ, విద్యుత్ సరఫరా, పారిశుధ్యం, వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించి ఉత్సవాన్ని ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో ముగించారు.

రేపు జరగనున్న వైకుంఠ ద్వార దర్శనానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆలయ అధికారులు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని దర్శన క్యూలు, బ్యారికేడ్లు, తాగునీటి సౌకర్యాలు, వైద్య శిబిరాలు, పారిశుధ్య ఏర్పాట్లు, భద్రతా చర్యలను పటిష్టంగా అమలు చేసినట్లు పేర్కొన్నారు. భక్తులు క్రమశిక్షణ పాటిస్తూ, అధికారుల సూచనలకు సహకరించి వైకుంఠ ద్వార దర్శనం ద్వారా భద్రాద్రి రాముడిని చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ వేడుకలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఐటీడీఏ పీవో రాహుల్, ఏ ఎస్పీ విక్రాంత్ సింగ్, దేవస్థానం ఈవో ఈ ఓ దామోదర్ రావు, భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ దొర తదితరులు పాల్గొన్నారు

## హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ ఆకస్మికంగా తనిఖీ చేసిన చైర్మన్ శివసేన రెడ్డి

- సీఎం రేవంత్ ఆలోచనలకు అనుగుణంగా పని చేయాలి
- విధుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదు
- విధుల్లో ఆలక్ష్యం వహించిన వార్డెన్ సస్పెండ్
- కోచులు అధికారులచే సమీక్షా సమావేశం

సికె న్యూస్ ప్రతినిధి హాకింపేట

ల తెలంగాణ స్పోర్ట్స్అథారిటీ చైర్మెన్ శివసేనరెడ్డి ఈరోజు హకీంపేట లో ఉన్న తెలంగాణ క్రీడా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీచేశారు. అన్ని క్లాస్ రూములు తిరిగి విద్యార్థులతో సంభాషించారు. తరగతి గదులను కిచెన్ రూమ్ ను పరిశీలించారు. అక్కడే పిల్లలకు కలిసి భోజనం చేశారు. అనంతరం అధికారులు కోచులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విధుల్లో అలసత్వం నిర్లక్ష్యం వహిస్తున్న వార్డెన్ ప్రేమలత ( అవుట్ సోర్సింగ్ ) ను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.

పాఠశాలకు ఇబ్బంది కలిగిస్తున్న నర్సరీ నిర్వహణను తొలగించాలని అధికారులను ఆదేశించారు.

క్రీడాకారులకు ట్రాక్ సూట్ లు పంపిణీ చేశారు. ఇటీవల జరిగిన 69వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ లో ఫెన్సింగ్ లో జాతీయ పతకం సాధించిన క్రీడాకారిని అక్షర శ్రీ ని అయన సన్మానించారు.

ఈ సందర్భంగా చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తూ, విద్యార్థులకు క్రీడలు అందజేయాలన్న లక్ష్యంతో నూతనంగా అన్ని పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రాల్లో క్రీడా పాఠశాలలు ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి గారి సూచనల మేరకు



అధికారులంతా పనిచేయాలని, విధుల్లో ఆ లక్ష్యం, అలసత్వం వహిస్తే సహించేది లేదని అన్నారు.

రాష్ట్రంలో క్రీడా పాఠశాలలకు దిక్సూచిగా ఉండాల్సిన హకీంపేట స్పోర్ట్స్ స్కూల్లో సౌకర్యాలు మెరుగుపరచడానికి కృషి చేస్తున్నామని అందుకు తగినట్టుగా కోచులు అధికారులతో పాటు విద్యార్థినీ విద్యార్థులే కాక వారి తల్లిదండ్రులు కూడా నడుచుకోవాలని సూచించారు.

హకింపేట తో పాటు రాష్ట్రంలో స్పోర్ట్స్ స్కూళ్లను అకాడమీ లను ఆకస్మికంగా సందర్శించి లోటుపాట్లు ఎదురైతే సరిదిద్దుతామని సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ స్కూల్ ప్రత్యేక అధికారి శ్రీమతి మమత కోచ్లు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## జాతీయ స్థాయి లక్ష్యంగా ముందుకు సాగాలి

- ఖమ్మం మహిళల కబడ్డీ జట్టును అభినందించిన దయాకర్ రెడ్డి

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం : రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో తృతీయ బహుమతి సాధించిన ఖమ్మం జిల్లా మహిళల జట్టు మరింత మెరుగైన ఆటతీరుతో జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జి, ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు తుంబూరు దయాకర్ రెడ్డి ఆకాంక్షించారు. కరీంనగర్‌లో ఈ నెల 25 నుంచి 28వ తేదీ వరకు కరీంనగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 72వ తెలంగాణ రాష్ట్రస్థాయి స్త్రీ, పురుషుల కబడ్డీ క్రీడా ఉత్సవాల్లో ఖమ్మం జిల్లా మహిళల జట్టు స్త్రీల విభాగంలో తృతీయ బహుమతి సాధించి కాంస్యంతో నిలిచింది. ఈ సందర్భంగా జట్టు సభ్యులను దయాకర్ రెడ్డి మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సోమవారం అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...



క్రమశిక్షణతో కూడిన శిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే రాష్ట్రాన్ని దాటి జాతీయ స్థాయిలోనూ ఖమ్మం క్రీడాకారిణులు సత్తా చాటగలరని అన్నారు. అదేవిధంగా డీ వై ఎస్ వో తుంబూరు సునీల్ రెడ్డి కూడా అభినందించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కటికల క్రిస్టాఫర్ బాబు, జట్టు కోచ్ శివ జ్యోతి, మేనేజర్ శ్రీనుతో పాటు కబడ్డీ అసోసియేషన్ సభ్యులు పాల్గొని జట్టును అభినందించారు.

## ఆర్థిక సాయం అందజేసిన ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 29:వలిగొండ మండల పరిధిలో ఈ రోజున వెలివేర్తి గ్రామానికి చెందిన గట్టు రాములమ్మ గారు మరణించారు , చాలా నిరుపేద కుటుంబం, సమాచారం తెలిసిన వెంటనే వారి దశదినకర్మ కి %ూజీ=% ఫౌండేషన్ అధినేత 5000/–రూపాయలు అందజేయడం జరిగింది కార్యక్రమంలో , వెలివేర్తి గ్రామ ప్రముఖులు, పాల్గొన్నారు

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ చాపల మడుగు వీరబాబు.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని మండలం: తిర్లపురం గ్రామస్థులు కొమ్ము గోపి తబిత దంపతులు కుమార్తె కృషి జన్మదిన వేడుకలు స్థానిక ఖమ్మం కరుణగిరి చర్చి ఆవరణంలోని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు చిన్నారి తల్లి కృషి బర్త్ విషెస్ చెప్పి దీవించారు మాజీ గ్రామ సర్పంచ్ రమాదేవి భర్త బండి రామారావు%దీ=ూ% పార్టీ గ్రామ అధ్యక్షుడు గోగుల నరసింహారావు,%దీ=ూ% పార్టీయూత్ అధ్యక్షులు బండి సైదులు రేషన్ డీలర్ యాకోబ్ కార్యకర్తలు మడిపల్లి సైదులు గోగుల రామ్మూర్తి గోగుల ప్రసాద్ దారెల్లి గోపాలరావు, మంగరావు ఉదయ్, రామ్ లక్ష్మణ్ గోద ప్రసాదరావు గోదా వెంకన్న ఐతం రమేష్, ఐతం కిరణ్, నరాల వెంకటేశ్వర్లు, మడిపల్లి శ్రీను చాపల మడుగు వెంకటేశ్వర్లు బంధువులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## పరవాడలోనూతన జర్నలిస్టు వెల్ఫేర్ సొసైటీ ఏర్పాటు.

పరవాడ/అనకాపల్లి సి కే న్యూస్ పరవాడ మండలంలో రిజిస్టర్ నెంబర్ " ఆల్ పరవాడ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ " అను నూతన సొసైటీని ఏర్పాటు చేయడం జరిగింది . ఈ నూతన సొసైటీకి 2025 – 2026 సంవత్సరంకు గాను అధ్యక్షులుగ ఈదులపాక బోనంగి గ్రామ పంచాయతీ, బొడ్డపువాణిపాలెం గ్రామానికి చెందిన బొండా తారక రమేష్ కుమార్ ను సొసైటీ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. ఈ సొసైటీకి గౌరవ అధ్యక్షులుగా గొల్లవిల్లి అప్పారావు మరియు గౌరవ సలహాధారుడిగా మడక రమేష్ నాయుడు ప్రాతినిధ్యం వహించారు. " ఆల్ పరవాడ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ " కార్యవర్గంలో బొండా తారక రమేష్ కుమార్(చాన్విక జ్యోతి) (అధ్యక్షులు), బి. గోవింద(పయనించే సూర్యుడు) (ఉపాధ్యక్షులు),ఎం. దామోదర శ్రీనివాసరావు(అక్షర ప్రళయం) (కార్యదర్శి ), ఎం.ఎస్. శేఖర్ (పబ్లిక్ వార్త) (సహాయ కార్యదర్శి), జి. కృష్ణవేణి(పబ్లిక్ స్పీచ్), (కోశాధికారి),అర్.వాసు(కీర్తి శ్రీ న్యూస్) (ఎగ్జిక్యూటివ్ మెంబెర్ 1), జి.వెంకటేష్( ప్రజాగర్జన) (ఎగ్జిక్యూటివ్ మెంబెర్–2), డి. శ్రీనివాస్ రావు(9 టీవీ)(మెంబెర్),బి.పద్మ(ప్రజా భూమి)( మెంబెర్ )మరియు ఎం.ఎ. సత్యారావు(గ్రేటర్ టుడే) (మెంబెర్ ) గా ఉన్నారు. ఈ కార్యవర్గం లో సభ్యులు అందరూ జర్నలిస్ట్ రంగంలో ఇప్పటికే వివిధ ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా లో రిపోర్టర్స్ గా విధులు నిర్వహిస్తూ పలు ప్రెస్ అండ్ మీడియా కమ్యూనికేషన్ సేవలు అందిస్తున్నారు. ఈ సొసైటీకి తమవంతు సహాయ సహకారాలు మరియు సూచనలు అందించిన ఈధులపాక బోనంగి సర్పంచ్ బొడ్డపు శ్రీనివాస్ కాసులు మరియు ఈబోనంగి మాజీ సర్పంచ్ అట్టా సన్యాసి అప్పారావుకు " ఆల్ పరవాడ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ " తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ అతి త్వరలో భారీ పరిచయ కార్యక్రమం నిర్వహిస్తామని సొసైటీ అధ్యకులు బొండా తారక రమేష్ కుమార్ బృందం పత్రిక ముఖంగా తెలియజేయడం జరిగింది.

## బుక్, పెన్, పెన్సిల్ లతో నూతన సంవత్సర శుభాకాంక్షలు....

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- బోకేలు, శాలువాలకు బదులుగా నోట్ బుక్స్, పెన్స్, పెన్సిల్స్ తీసుకుని రావాలి



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్-30:**
బుక్స్, పెన్స్, పెన్సిల్స్ లతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.
ఖమ్మం జిల్లా కలెక్టర్ కు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చే అధికారులు, ప్రభుత్వ సిబ్బంది, ఇతర ప్రజా ప్రతినిధులు ప్రజలు బోకేలు, శాలువాలకు బదులుగా నోట్ బుక్స్, పెన్స్, పెన్సిల్స్ తీసుకుని రావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి...

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్ లు



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్ -30:**ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు.
కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.
నేలకొండపల్లి గ్రామానికి చెందిన ఐతనబోయిన ఉమ సింగరెడ్డి పాలెం రెవెన్యూ నందు సర్వే నెంబర్ 131,132, 132ఇ లలో తమకు ఉన్న భూమి రాజకీయ పలుకుబడితో కొంతమంది ఆక్రమించాలని చూస్తున్నారని, బెదిరిస్తున్నారని, తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.
ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురంకు చెందిన నంద్యాల శ్రీనివాస రావు ప్రభుత్వ సీలింగ్ భూమి సర్వే నెంబర్ 101,104 లో గల 13 ఎకరాలను 13 మంది నిరుపేదలకు 1976-77 లో ఇందిరా గాంధీ ప్రభుత్వం పంపిణీ చేయడం జరిగిందని, అట్టి భూమిని కొంతమంది ఆక్రమించుకున్నారని, ప్రభుత్వం స్పందించి భూమిని స్వాధీనం చేసుకుని పట్టాదారులకు తిరిగి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఏఓకు వ్రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.
వైరా మండలం రెబ్బవరం గ్రామానికి చెందిన సుబ్బమ్మ తన కుమారుడు 30 గుంటల భూమిని బలవంతంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని తన భూమి తిరిగి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.
తిరుమలాయపాలెం మండలం ఇస్లావత్ తండాకు చెందిన ఇస్లావత్ బుజ్జి తనకు సదరం సర్టిఫికెట్ లో వికలాంగత్వం తప్పుగా నమోదు కావడం వల్ల దివ్యాంగుల పెన్షన్ ఆగిపోయిందని తనకు సరైన సర్టిఫికెట్ జారీ చేసి దివ్యాంగుల పెన్షన్ వచ్చేలా చూడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారితో అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.
ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్ష రైనా, డీఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో ప్రవేశాలకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కు దరఖాస్తులు ఆహ్వానం

- 2026 జనవరి 21 లోగా దరఖాస్తు చేసుకోవాలి
- 2026 ఫిబ్రవరి 22న ప్రవేశ పరీక్ష నిర్వహణ
- గురుకులాల ఉమ్మడి ప్రవేశ పరీక్ష ప్రకటన గోడపత్రికను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్లు



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్ -30:**గురుకులాల్లో ప్రవేశాలకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని 2026 జనవరి 21 లోగా దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు.
కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్లు, గురుకులాల ఉమ్మడి ప్రవేశ పరీక్ష ప్రకటన గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ , బీసీ, జనరల్ గురుకుల బాలికల, బాలుర పాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి, 6 నుంచి 9వ తరగతులలో (ఇంగ్లీష్ మీడియం) ఖాళీ సీట్లలో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు.
ఆసక్తి గలవారు 2026 జనవరి 21 లోపు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 22న ఉంటుందని, వివరాలకు %ఫ్ట్రజూం:৭/స్త్రఎవ్.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% ను పరిశీలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్ష రైనా, డీఆర్డిఓ సన్యాసయ్య, సోషల్ వెల్ఫేర్ డిసిఓ జ్యోతి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పోరాటాలు చిరస్మరణీయం.

- చరిత్రలో నిలిచిపోయేలా జనవరి 18న బహిరంగ సభ.
- సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం.

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :**చింతకాని మండలం సిపిఐ జనరల్ బాడీ సమావేశం
చిన్నమండవ సర్పంచ్ పర్చ రామచంద్రరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు గారు పాల్గొని మాట్లాడుతూ ప్రజా పక్షాన సిపిఐ
చేసిన పోరాటాలు త్యాగాలు చిరస్మరణీయమని సిపిఐ పేర్కొన్నారు చింతకాని మండల కమ్యూనిజం అజేయమని మరో వందేళ్లు ప్రజల హృదయంలో కమ్యూనిజం నిలిచి ఉంటుందన్నారు. సిపిఐ ఆవిర్భావం నుంచి అనేక నిర్బంధాలను ఎదుర్కొని ప్రజల పక్షాన నిలిచిందన్నారు సంఘటిత అసంఘటిత కార్మికుల సమస్యలతో పాటు రైతులు యువజనులు మహిళ విద్యార్థి వ్యవసాయ కార్మిక సమస్యలపై చారిత్రక పోరాటాలు చేసి అపూర్వ విజయాలను సాధించింది అన్నారు ఉపాధ్యాయులు ఉద్యోగులు పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి వెన్నుదన్నుగా నిలిచిందన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్రలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సువర్ణాక్షర లిఖితమని ఈ పోరాటంలో నాలుగున్నర వేల మంది అమరులయ్యారని సాయుధ పోరాటం తెలంగాణ సమాజంపై తీవ్ర ప్రభావం చూపిందని ప్రజల్లో చైతన్యం తీసుకుని వచ్చి జన జీవితంలో గొప్ప మార్పు తెచ్చింది అన్నారు వందేళ్ల సుదీర్ఘ పోరాటాన్ని నేటి తరానికి తెలియజేయడంతో పాటు భవిష్యత్తు పోరాటాలకు ప్రజలను సిద్ధం చేసేందుకు 2026 జనవరి 18న ఖమ్మంలో చారిత్రక సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు 18 సాయంత్రం నాలుగు గంటలకు డిగ్రీ కళాశాల మైదానంలో లక్షలాదిమందితో బహిరంగ సభ నిర్వహించనున్నామని ఈ సభకు తెలంగాణ రాష్ట్రంతో పాటు దక్షిణాది రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలి రానున్నారన్నారు. ఈ సభను జయప్రదం చేసేందుకు చింతకాని మండల వ్యాప్తంగా పలు రకాలుగా ప్రచారం నిర్వహించి పెద్ద ఎత్తున ప్రజల తరలి వచ్చేలా కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రతి గ్రామం నుంచి అన్ని వర్గాల ప్రజలు తరలి వచ్చేలా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు పావులూరు మల్లికార్జున్ రావు, కూచిపూడి రవి, మండల కార్యదర్శి దూసరి గోపాలరావు సహాయ కార్యదర్శి మార్గం శ్రీను , అబ్బూరి మహేష్, చిన్న మండవ సర్పంచ్ పర్చా రామచంద్ర రావు, తెలంగాణ మహిళ సమాఖ్య చింతకాని మండల కార్యదర్శి నారపోగు హేమ, మండల కమిటీ సభ్యులు పదిమల వెంకట నరసయ్య సత్యనారాయణ గోగుల ఆది తాళ్లూరి యాదగిరి, చిట్టి మోదు కొండలు, ఆవుల పుల్లారావు,




పరభూషణాచారి చంద్రకాని నరసింహారావు గుండ్ల బేబీ రాణి, గుండ్ల భద్రమ్మ, గుండ్ల నాగరాజు,తదితరులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై బ్యాంకర్లు దృష్టి సారించాలి....



- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- బ్యాంకర్లతో డీసీసీ, డి.ఎల్.ఆర్.సి సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్ -30**
ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై బ్యాంకర్లు దృష్టి సారించాలని వాటిని విజయవంతం చేసేందుకు సహకరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ కలెక్టరేట్ లో బ్యాంకర్లతో డీసీసీ, డి.ఎల్.ఆర్.సి. సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రెండవ త్రైమాసికం ముగిసే నాటికి ఖమ్మం జిల్లాలో ప్రాధాన్యత రంగం నందు నిర్దేశించుకున్న రుణ పంపిణీ లక్ష్యంలో 54.15 శాతం పూర్తి చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు.
2025-26 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలో 97 కోట్ల రూపాయల విద్య రుణాలు అందించాలని లక్ష్యం పెట్టుకున్నప్పటికీ ఇప్పటి వరకు కేవలం 14.31 కోట్ల రూపాయలు మాత్రమే అందజేయడం జరిగిందని, యువతకు, విద్యార్థులకు విద్య రుణాల పట్ల అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు.
పంట రుణాల పంపిణీలో బ్యాంకర్లు మంచి పురోగతి సాధించారని, వ్యవసాయ ఇన్ ఫ్రా రుణాలకు సంబంధించి కేవలం 19 శాతం మాత్రమే పంపిణీ చేయడానికి గల కారణాలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ ఇన్ ఫ్రా పెంపుదలకు బ్యాంకులు ఎటువంటి రుణాలు మంజూరు చేస్తాయి, వాటిని ఎలా రైతులు వినియోగించుకోవాలో అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ వ్యవసాయ అధికారులకు సూచించారు.
ఎం.ఎస్.ఎం.ఈ. లకు 2025-26 లో 2968 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యం కాగా సెప్టెంబర్ చివరి నాటికి 1503 కోట్ల రుణం పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. 9 వేల 113 స్వశక్తి సంఘాలకు 994 కోట్ల 48 లక్షలు బ్యాంకు రుణాలు అందించామని అధికారులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఎల్డిఎం రవి ప్రసాద్, ఈడి. ఎస్సీ కార్పొరేషన్ నవీన్ బాబు, గిరిజన సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, బ్యాంకు అధికారులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దయాకర్ రెడ్డిని కలిసిన ట్రస్మా నేతలు



సమస్యల పరిష్కారానికి వినతి

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డిని తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) జిల్లా, పాలేరు డివిజన్ నూతన బాధ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో దయాకర్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇటీవల ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని ఈ సందర్భంగా ఆయనకు పరిచయం చేశారు. అనంతరం పాఠశాలల నిర్వహణలో ఎదురవుతున్న పలు సాంకేతిక ఇబ్బందులు, పెండింగ్లో ఉన్న సమస్యలను దయాకర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వీటిని మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూడాలని కోరారు. దీనిపై దయాకర్ రెడ్డి స్పందిస్తూ.. సమస్యలను మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు జి. కాంతారావు, జిల్లా ట్రెజరర్ వై. నరసయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి. ఇర్షద్ అహ్మద్, జిల్లా జాయింట్ సెక్రెటరీ బి. నాగార్జున, జిల్లా ఈసీ మెంబర్ కే. నాగేశ్వరరావు పాల్గొన్నారు. పాలేరు డివిజన్ అధ్యక్షులు పొదిల శివకృష్ణ, సెక్రెటరీ బి. శ్రీనివాస్, ట్రెజరర్ కే. సీతారాములు తదితరులు ఉన్నారు.

## రెవిన్యూ క్లినిక్ల ద్వారా “భూ” సమస్యలు సత్వర పరి ష్కారం.



జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్.

**అనకాపల్లి సికె న్యూస్ ప్రతినిధి** భూ సంబంధిత సమస్యలను రెవిన్యూ క్లినిక్ ద్వారా సత్వరమే పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. సోమవారం కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. కార్యక్రమంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.ప్రజల నుండి తీసుకున్న అర్జీల గూర్చి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని తెలిపారు. అదేవిధంగా డివిజను, మండల, గ్రామస్థాయిలలో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి సంబంధిత అధికారులు హాజరయి ఆయా స్థాయిలలోనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కారం అయ్యే సమస్యలను పరిష్కరించి ధరఖాస్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని ధరఖాస్తుల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని, ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలని సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలని, గడువులోపల చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## సరిపడా యూరియా నిల్వలు లభ్యం ..


- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచి యూరియా పంపిణీ ప్రారంభం
- యూరియా లభ్యతపై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి:**ఖమ్మం జిల్లాలో సరిపడా యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.
నెల రోజులకు సంబంధించి 13 వేల 642 మెట్రిక్ టన్నుల యూరియా ఖమ్మం జిల్లాకు అవసరం ఉండగా, మనకు ఇప్పటి వరకు 9 వేల 407 మెట్రిక్ టన్నుల స్టాక్ వచ్చిందని, జిల్లాలో మరో 5 వేల 100 మెట్రిక్ టన్నుల స్టాక్ రిజర్వ్ ఉందని కలెక్టర్ తెలిపారు. యూరియా సరఫరాలో ఎటువంటి కొరత లేదని తెలిపారు.
ఖమ్మం జిల్లాలో యూరియా బుకింగ్ యాప్ వచ్చే వరకు ఆఫ్ లైన్ పద్ధతిలో రైతు పట్టాదారు పాస్ పుస్తకం పరిశీలించి యూరియా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రైతులు సాగు చేసే పంట స్వభావం అనుగుణంగా యూరియా సరఫరా చేస్తామని కలెక్టర్ తెలిపారు.
జిల్లాలో యూరియాకు ఎటువంటి కొరత లేదని ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి ప్రతి కొనుగోలు కేంద్రం ద్వారా యూరియా అందిస్తున్నామని రైతులు ఆందోళన చెందకుండా అవసరమైన మేర యూరియా కొనుగోలు చేసి తీసుకుని వెళ్లాలని, అధికంగా కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోవద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## చిన్నమండవ గ్రామంలో ఇందిరమ్మ డైరీ అవగాహన సదస్సు

- పాల ఉత్పత్తితో ఆర్థికంగా మహిళలు బలోపేతం చెందాలిలి
- సర్పంచ్ పార్చ రామచంద్రరావు




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి** :చింతకాని మండలం చిన్నమండవ గ్రామపంచాయతి భవనంలో గ్రామ సర్పంచ్ పర్చా రాంచంద్రరావు అధ్యక్షతన ఇందిరమ్మ డైరీ అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గేదెలకు ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీని ప్రతి మహిళ వినియోగించుకోవాలని సూచించారు , షెడ్డు నిర్మించుకోవడం కోసం ప్రభుత్వం రాయితీతో కట్టించడం జరుగుతుందని అన్నారు ఎస్సీ, ఎస్టీ బీసీలకు 80% సబ్సిడీతో ఇచ్చే పాడి గేదెలను వినియోగించుకొని ,పాల ఉత్పత్తిలో అధిక ఆదాయాన్ని పొందాలని అన్నారు .. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తంగిరాల మాధవి వార్డ్ సభ్యులు, పంచాయత్ కార్యదర్శి రామకృష్ణ.సీసీ వెంకటేశ్వరరావు ,ఇందిరమ్మ డైరీ లబ్ధిదారులు పాల్గొనటం జరిగింది..

# ప్రతి రైతుకు సమృద్ధిగా యూరియా పంపిణీ. ..

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- భూ విస్తీర్ణం ఆధారంగా రైతులకు యూరియా పంపిణీ చేయాలి
- 10 రోజులలో రాష్ట్రవ్యాప్తంగా యూరియా బుకింగ్ యాప్ అమలు
- యూరియా బుకింగ్ యాప్, యూరియా పంపిణీపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి తుమ్మల




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్- 30:** సాగుచేసే ప్రతి రైతుకు అవసరమైన మేర సమృద్ధిగా యూరియా సకాలంలో పంపిణీ చేసేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం హైదరాబాద్ నుంచి యూరియా బుకింగ్ యాప్, యూరియా పంపిణీపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణా రావుతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో సమావేశంలో ఖమ్మం కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి సరఫరా సరిగ్గా లేని కారణంగా గత సీజన్ లో యూరియా సరఫరాలో కొంత ఇబ్బందులు వచ్చినప్పటికీ రైతులకు 9.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసామని మంత్రి తెలిపారు.

ప్రస్తుత యాసంగి సీజన్ కు ఎటువంటి యూరియా కొరత లేదని, జిల్లా కలెక్టర్ల నుంచి ప్రతిపాదన అందిన వెంటనే స్టాకు పంపడం జరుగుతున్నదని మంత్రి తెలిపారు. యూరియా పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా ప్యాక్స్ కేంద్రాలలో, ప్రైవేటు డీలర్ల వద్ద అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయాలని, యూరియా కొనుగోలు కోసం వచ్చే రైతులకు నీడ ఉండేలా షామియానా, త్రాగు నీరు వసతి కల్పించాలని మంత్రి తెలిపారు.

యాప్ వినియోగంలేని జిల్లాలలో రైతుల పట్టా పాస్ పుస్తకాలను పరిశీలించి భూ విస్తీర్ణం ఆధారంగా యూరియా అమ్మకాలు జరిగేలా చూడాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు, సంబంధిత సిబ్బందిని సేల్ పాయింట్స్ వద్ద అందుబాటులో ఉంచాలని మంత్రి తెలిపారు. జిల్లాలో ఉన్న యూరియా స్టాక్ వివరాలతో ప్రెస్ నోట్ విడుదల చేయాలని, ప్రతి సెంటర్ వద్ద అవసరమైన మేర యూరియా స్టాక్ అందుబాటులో ఉంచాలని మంత్రి సూచించారు.

యూరియా రైతులకు మాత్రమే చేరాలని, ఇతర అవసరాల కోసం బదిలీ కావద్దని మంత్రి స్పష్టం చేశారు. ప్రతిరోజు యూరియా స్టాక్ వివరాలను కలెక్టర్లు పరిశీలించాలని, అవసరం ఉన్న చోట వెంటనే పంపిణీ చేయాలని అన్నారు. రాబోయే పది రోజులలో రాష్ట్ర వ్యాప్తంగా యూరియా బుకింగ్ యాప్ వినియోగంలోకి వస్తుందని మంత్రి తెలిపారు.

రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామకృష్ణా రావు మాట్లాడుతూ సకాలంలోయూరియా పంపిణీ రైతులకు సంబంధించిన సున్నితమైన అంశమని, దీనిని జిల్లా కలెక్టర్ లు రెగ్యులర్ గా మానిటర్ చేయాలని సి.ఎస్. సూచించారు. జిల్లాలో అందుబాటులో ఉన్న యూరియా స్టాక్, డిస్ట్రిబ్యూషన్ పాయింట్స్ ఎక్కడ ఉన్నాయి, ప్రతిరోజు ఎంత యూరియా పంపిణీ జరుగుతుంది వంటి అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అన్నారు.

రైతులకు యూరియా పంపిణీ చేయడంతో పాటు సంబంధిత వివరాలను ఎప్పటి కప్పుడు మీడియాకు అందిస్తూ సానుకూల దృక్పథం ఏర్పడేలా చూడాలని అన్నారు. గత సంవత్సరం కంటే 87 వేల మెట్రిక్ టన్నుల యూరియా అదనంగా రైతులకు సరఫరా చేయడం జరిగిందని సీఎస్ తెలిపారు.

ప్రస్తుతం రాష్ట్రంలో 2 లక్షల 15 వేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, ఎక్కడ ఎటువంటి కొరత లేదని, మొత్తం 11 వేల 912 సేల్ పాయింట్ల ద్వారా యూరియా రైతులకు విక్రయిస్తున్నామని అన్నారు.

మహబూబ్ నగర్, జనగాం, నల్గొండ, పెద్దపల్లి, ఆదిలాబాద్ జిల్లాలలో డిసెంబర్ 20 నుంచి పైలెట్ ప్రాజెక్టు కింద యూరియా బుకింగ్ యాప్ ద్వారా యూరియా సరఫరా జరుగుతుందని, 82 వేల 59 మంది రైతులు 2 లక్షల 1 వేల 789 బ్యాగుల యూరియా యాప్ ద్వారా కొనుగోలు చేశారని తెలిపారు.

అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ప్రైవేట్ డీలర్ల నుంచి రైతులకు యూరియా పంపిణీకి పటిష్ట చర్యలు తీసుకున్నామని అన్నారు. ప్రతి యూరియా షాపు వద్ద వాలంటీర్ లను ఏర్పాటు చేశామని అన్నారు. మార్క్ ఫెడ్ వద్ద మరో 8 వేల 100 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, డీసీఓ గంగాధర్, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు సామాజిక స్పృహ అవసరం.



వెస్ట్ జోన్ ఏసిపి పృథ్వీరాజ్.

**విశాఖసిటీ ఎన్.ఏ.డి సికె న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 29:.** జర్నలిస్టులకు సామాజిక స్పృహ కావాలని వెస్ట్ జోన్ ఏసీపీ పృధ్వీరాజ్ అన్నారు. సోమవారం ఉదయం ఐటిఐ జంక్షన్, జీ.కే.ఆర్. ఫంక్షన్ హాల్ లో స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రవికుమార్, కార్యదర్శి చందు యాదవ్ ల ఆధ్వర్యంలో కంచరపాలెం, పెందుర్తి యూనిట్ సభ్యులకు డైరీలు, స్వీట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని ప్రసంగించారు.జర్నలిస్టులు సమాజాన్ని ప్రభావితం చేసే వార్త కథనాలను రాయడంతో పాటుగా ఎస్సీఆర్డబ్ల్యూఏ వంటి అసోసియేషన్లు నిర్వహించే కార్యక్రమాలలో పాల్గొని అందరినీ కలుసుకోవడం ద్వారా సామాజిక స్పృహ పెరుగుతుందన్నారు.జర్నలిస్టులలో వృత్తి నైపుణ్యం పెంచేందుకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్న స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సేవలు ప్రశంసనీయమని అన్నారు.అనంతరం స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా అసోసియేషన్ సేవలు అందిస్తుంది అన్నారు. రాబోయే రోజుల్లో అసోసియేషన్ కార్యక్రమాలను మరింత విస్తరణ చేసి వర్కింగ్ జర్నలిస్టులకు అండగా నిలుస్తామని అన్నారు.అనంతరం కంచరపాలెం సీఐ రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ నిరంతరం ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా పాత్రికేయులు పనిచేస్తున్నారని అన్నారు.వెస్ట్ ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ హెల్మెట్ ధరించకుండా అనేకమంది వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. హెల్మెట్ ఆవశ్యకతను ఎప్పటికప్పుడు వార్త కథనాల ద్వారా ప్రజలకు తెలియజేస్తూ వారిని చైతన్యవంతులుగా తయారు చేయడంలో మీడియా పాత్ర కీలకమని అన్నారు.. గాజువాక ప్రాంతంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ ట్రాఫిక్ పోలీసులు మాదిరిగానే ప్రతి ప్రాంతంలో ప్రజలు కమ్యూనిటీ ట్రాఫిక్ పోలీసులుగా మారి ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ వాహనాలు నడపాలంటూ సూచించారు.. ఎయిర్పోర్టు సిఐ శంకర్ నారాయణ మాట్లాడుతూనేటి సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే జర్నలిస్టుల పాత్ర కీలకమని అన్నారు. అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో విధి నిర్వహణ చేయడం జర్నలిస్టులకే సాధ్యమని అన్నారు.. కంచరపాలెం క్రైమ్ ఎస్సై మారుఫ్ మాట్లాడుతూ నేరాల నియంత్రణలో మీడియా సహకారం ఎంతో అవసరమని అన్నారు. జర్నలిస్టులకు వెల్ఫేర్ చూడడం కోసం అసోసియేషన్లు ఎంతో అవసరమని అన్నారు. అనంతరం ఎస్సీఆర్డబ్ల్యూఏ కంచరపాలెం టూ పెందుర్తి యూనిట్ సభ్యులకు అతిథుల చేతుల మీదుగా డైరీలు ,స్వీట్స్ ను పంపిణీ చేశారు.ఎస్సీఆర్డబ్ల్యూఏ ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, ఉపాధ్యక్షులు రవికుమార్, కార్యదర్శి చందు యాదవ్ ఇతర కార్యవర్గ సభ్యులు అతిధులందరినీ దుస్సాలువాలతో ఘనంగా సత్కరించారు.. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు అవతారం, పవన్ సాయి, శ్రీరామ్, ప్రసాద్, వెంకీ తదితరులు పాల్గొన్నారు..

# ఆర్గానిక్ ఉత్పత్తుల సామర్థ్యం.

- పరిశ్రమల ఏర్పాటు ప్రోత్సాహిం శిశుచాలి.
- మాకవరపాలెంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ ఏర్పాటు.
- జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్

**పాడేరు సికె న్యూస్ ప్రతినిధి** పరిశ్రమల ఏర్పాటులో అధికారులు ప్రత్యేక చొరవ చూపించి పరిశ్రమల యాజమాన్యాలకు సహాయ సహాయకారాలు అందించాలని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ సూచించారు.సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్ గా మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటు ,సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల పరిశ్రమలను ఏర్పటు చేయుటకు జిల్లాకు 250 ఎకరాలు ప్రభుత్వం భూ కేటాయింపు చేయడం జరిగిందని ఔత్సాహిక పారి శ్రామిక వేత్తలు సద్వినియోగం చేసుకోవాలన్నరు. పర్యాటక ప్రాంతాలైన అరకు పాడేరు మారేడుమిల్లి ప్రాంతాలలో కార్ వ్యాన్ లు రిసార్ట్స్ కాటేజీలు

సాహసోపేతమైన ఆటల పార్క్ ల నిర్మాణాలకు భూ సేకరణ చేపట్టి గ్రామ సభల తీర్మానాల ద్వారా గ్రామ పంచాయతీల నుండి ఆమోదం తీసుకొని సంబందిత యాజమాన్యాలకు అప్పగించాలన్నారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు కాలుష్య నియంత్రణ మండలి అనుమతులు వేగముగా మంజూరు చేయాలనీ అధికారులను ఆదేశించారు. చింతపల్లి , రంపచోడవరం నియోజకవర్గం గంగవరం లో ఎమ్ ఎస్ ఎమ్ ఈ పార్కులు ఏర్పాటు చేయడం జరుగుతుందని , మౌలిక వసతుల కల్పన వేగవంతం చేయాలన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు , స్వయం సహాయక సంఘాలకు నైపుణ్య శిక్షణలు , వర్క్ షాప్ లు , శిక్షణలు ఇప్పించాలన్నారు. ఉద్యమ్ పోర్టల్ నందు శిక్షణ పొందిన వారి సమగ్ర సమాచారాన్ని పొందు శశిపరచాలన్నారు.ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంలో భాగంగా శిక్షణ పొందిన అబ్యర్దులు ఉపాధి పొందుటకు రుణాల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలనీ బ్యాంకు అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిసిసి



మేనేజింగ్ డైరెక్టర్ కల్పనా కుమారి,రంప చోడవరం ఐటిడిఏ పివో స్మరన్ రాజ్ , చింతూరు ఇంచార్జ్ పివో శుభం నోఖ్వాల్ , పాడేరు ఐటిడిఏ ఇంచార్జ్ ఆర్డివో ఎంవిఎస్ లోకేశ్వరరావు జిల్లా పరిశ్రమల అధికారి రమణా రావు జిల్లా వ్యవసాయ అధికారి నందు లీడ్ బ్యాంకు మేనేజర్ మాతు నాయుడు డిఆర్ డిఏ పిడి మురళి పరిశ్రమల శాఖ అధికారులు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మరియు వ్యవసాయేతర రంగానికి రుణ పరిమితి పెంచాలి.

- ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా రైతులకు పంట రుణాలు ఇవ్వాలి.
- జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్



**పాడేరు సికె న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 29:** జిల్లాలో వ్యవసాయ మరియు యేతర రుణాలు పెంచుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా పథకాలు రైతులకు అందే విధంగాచూడాలని కలెక్టర్ విజయ్ కుమార్ అన్నారు.సమావేశ మంది రంలో సోమవారం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అధ్యక్షత్వంలో లీడ్ బ్యాంకు యూనియన్ బ్యాంకు ఆద్వర్యంలో జిల్లా స్థాయి రెండవ త్రైమాసిక బ్యాంకర్లు కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమా వేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా కలిగి ఉన్న రైతులుకి రుణాలు ఇచ్చి ప్రోత్సహిం చాలని అదే విధంగా కౌలు రైతులకు పశు సంవర్ధక , ఫిషరీస్ పట్టు పరిశ్రమలకు కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా రుణాలు మంజూరు చేయాలని సూచించారు. ముందుగా ప్రీ డిసిసి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను తీర్మానాలు గురుంచి ఇంచార్జి జాయింట్ కలెక్టర్ తిరుమని శ్రీ పూజా చర్చించిన విషయాలు కలెక్టర్ వారికి వివరించారు.జిల్లాలో ఉన్న రైతు సంఘాలను ప్రొసెసైంగ్ యూనిట్స్ పెంచడానికి రుణ పరిమితి పెంచమన్నారు. జిల్లాలో వివిధ కోర్సుల్లో జాయిన్ అయిన వారికి విద్యా రుణాలు శాంక్షన్ చేసి వారిని ప్రోత్సహించాలన్నారు. పరిశ్రమల శాఖకు సంబంధించి ముద్ర లోన్స్, తయారీ మరియు సేవా రంగానికి కేంద్ర ప్రభుత్వ స్కీమ్స్ అయినటువంటి విశ్వకర్మ నందు శాంక్షన్స్ పెంచాలని సూచించారు.పిడి డీఆర్డీఏ మాట్లాడుతూ జిల్లాలో స్వయం సహాయక సంఘాలకు డిజిటల్ ఎంసీపీ ద్వారా రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని ఎటువంటి ఇబ్బంది లేదని పేర్కొన్నారు. జిల్లాలో త్వరలో రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ యూనియన్ బ్యాంకు ఆద్వర్యంలో అరకు లో ప్రారంభం చేస్తునట్లు ఇందులో ప్రతి నెల రెండు దఫాలుగా స్వయం ఉపాధి ద్వారా వ్యాపారం ప్రారంభించడానికి ట్రైనింగ్ ఇస్తూ క్రెడిట్ లింకేజ్ ఇవ్వడం జరుగుతుందని లీడ్ బ్యాంకు మేనేజర్ తెలియజేశారు. జిల్లాలో కొత్త బ్యాంకు శాఖలను ప్రారంభించి బ్యాంకు సేవలను ఇంటీరియర్ గ్రామాలకు అందించేలా చూడాలని జిల్లా కలెక్టర్ బ్యాంకు అధికారులని తెలిపారు.ఈ సమావేశం లో డీసీసీ కన్వీనర్ యూనియన్ బ్యాంకు డిప్యూటీ రీజినల్ హెడ్ రాజ లీడ్ బ్యాంకు మేనేజర్ మాతు నాయుడు బ్యాంకు ఆఫ్ బరోడా ,యితర బ్యాంకు అధికారులు , పిడి డీఆర్డీఏ మురళి , వ్యవసాయ , ఉద్యాన, పశు సంవర్ధక, మత్స్య , పట్టు పరిశ్రమ సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అట్రాసిటీ కేసుల పై సత్వర చర్యలు చేపట్టాలి.

- జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్.



**పాడేరు సికె న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 29:** జిల్లాలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు పై జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ తో జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ సమిక్ష నిర్వహించారు.ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల ప్రస్తుత స్థితిగతులను వాటిపై తీసుకున్న చర్యలను సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ బర్దర్ వివరించారు.పెండింగ్లో ఉన్న కేసులను వీలైనంత త్వరగా బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.రెవిన్యూ,పోలీస్ సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ ఇతర అధికారులతో కలిసి ?మండల స్థాయి కమిటీలు ఏర్పాడి ప్రతి నెలా చివరలో సమావేశమై, గ్రామాలలో ఉన్న సమస్యల తీవ్రతను బట్టి , నమోదైన ఫిర్యాదులను, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను, భూ వివాద సమస్యలను సంబంధిత ఫిర్యాదుదారుతో చర్చించి చర్యలు పరిష్కరించాలని సూచించారు.క్షేత్రస్థాయి పర్యవేక్షణ అధికారులు గ్రామాలను సందర్శించి, ఎక్కడైనా వివక్ష లేదా అట్రాసిటీ కేసులు ఉంటే వాటిని గుర్తించి తక్షణమే పరిష్కార దిశగా అడుగులు వేయాలని నిర్ణయించారు.

?బాధితులకు అందే ప్రయోజనాలు ఈ చట్టం కింద నమోదైన కేసుల్లో బాధితులకు ప్రభుత్వం నుండి అందవలసిన ప్రయోజనాలు ఆర్థిక సహాయం కేసు స్వభావాన్ని బట్టి బాధితులకు ప్రభుత్వం పరిహారం అందిస్తుందని,న్యాయ సహాయం బాధితులకు ఉచిత న్యాయ సలహాలు మరియు కోర్టు ఖర్చులు అందజే. యడం.పునరావాసం అవసరమైన సందర్భాల్లో బాధితులకు రక్షణ మరియు పునరావాస కల్పన.?ఈ చట్టం కింద నమోదైన ఎఫ్.ఐ.ఆర్ నమోదైన వెంటనే చట్టపరమైన గడువులోగా విచారణ పూర్తి చేయాలిని,?అవగాహన సదస్సులు ఎస్సీ, ఎస్టీ హక్కులపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలి.రెవెన్యూ మరియు పోలీస్ శాఖలు సమన్వయంతో పనిచేసి వివాదాలను పరిష్కరించాలని అన్నారు.కమిటీ సభ్యులు వంతల దేవదాస్, కుర్ర సీతారాం , సేందరి లోతసుడు మాట్లాడుతూ చింతపల్లి, అరకు, భూ సంబంధ సమస్యలపై కేసులు నమోదవుతున్నాయని, ఎలక్ట్రిసిటీ కేసులు తగ్గాయని వారు వివరించారు. చింతపల్లి డైరీ నగర్ కాలనీలో గత కొన్నేళ్లుగా నివాసం ఉంటున్న వారు గృహ సంబంధమైన పట్టాలు కావాలని కోరి ఉన్నారని తెలిపారు. మండలాలలో ప్రభుత్వ భూములను గుర్తించి డి మార్కింగ్ చేసి వాటిని ప్రొటెక్ట్ కంచెలు వేయాలని మండల తాసిల్దార్ ఆదేశించారు.

ఈ విజిలెన్స్ ఎండ్ మానిటరింగ్ కమిటీ సమావేశానికి, విశాఖపట్నం రాజమండ్రి నుండి పబ్లిక్ ప్రాసిక్యూటర్ విధిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్అన్నారు.

? ఈ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా ఇన్చార్జి జాయింట్ కలెక్టర్, ఐటిడి ప్రాజెక్టు అధికారి తిరుమని శ్రీ పూజ, డి.ఎస్.పి ఆర్ ఆర్ వి ఎస్ అభిషేక్,సాంఘిక సంక్షేమ అధికారిని, ట్రైబల్ వెల్ఫేర్ ప్రసంచాలకులు, కార్మిక శాఖ, ఫుడ్ సేఫ్టీ అధికారి, జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి, మండల తాసిల్దార్లు పోలీస్ కమిటీ మెంబర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ఆ నాలుగు తెలుగు సినిమాల దిగువన దురంధర్!




రణ్ వీర్ సింగ్ దురంధర్ చాలా సినిమాల రికార్డులను తిరగరాస్తోంది. కానీ ఇంకా తనకు తాతల పొజిషన్ లో ఉన్న నాలుగు తెలుగు సినిమాల రికార్డులను మాత్రం అధిగమించలేకపోయింది. ఆ నాలుగు సినిమాలు ఏవి? అంటే.. బాహుబలి 2, ఆర్.ఆర్.ఆర్, పుష్ప 2, కల్కి 2898 ఏడి.. ఈ నాలుగు సినిమాల రికార్డులను టచ్ చేయాలంటే ఈ చిత్రం ఇంకా ఉత్తమ ప్రదర్శన చూపించాల్సి ఉంటుంది. కల్కి సినిమా విదేశాలలో దురంధర్ కంటే ఒక మెట్టు పైన ఉంది. ధురందర్ ప్రపంచవ్యాప్త బాక్సాఫీస్ వసూళ్లలో 23వ రోజు కూడా హవా సాగించింది. క్రిస్మస్ సెలవుల కారణంగా ఈ సినిమా మళ్లీ పుంజుకుంది. ఇప్పుడు బాక్సాఫీస్ వద్ద నాలుగో వారంలో ఉన్న ఈ చిత్రం, విదేశాలలో రోజుకు 1 మిలియన్ డాలర్లకు పైగా వసూలు చేస్తూ, దేశీయంగా సుమారు రూ.20-25 కోట్ల నికర వసూళ్లను రాబడుతోంది.తాజా సమాచారం మేరకు... రాజ్ కపూర్ ఆల్ టైమ్ క్లాసిక్ %-%ఆవారా%-% జీవితకాల వసూళ్లను ఇది అధిగమించింది. 23వ రోజు ముగిసేప్పటికి, ధురందర్ దేశీయ మార్కెట్‌లో రూ.668 కోట్ల నికర (రూ.801.50 కోట్ల స్థూల) వసూళ్లను రాబట్టింది. దీంతో ఇది భారతదేశంలో అత్యధిక వసూళ్లు సాధించిన 5వ భారతీయ చిత్రంగా నిలిచింది. ఈ సినిమాకి పైన పుష్ప 2, బాహుబలి 2, %ఖ+ఖీ% చాప్టర్ 2 , %===% వంటి పాన్-ఇండియా చిత్రాలు ఉన్నాయి. ఇప్పటివరకూ ఏ బాలీవుడ్ చిత్రం కూడా దేశీయ వసూళ్లలో రూ.650 కోట్లను దాటలేకపోయింది. ధురందర్ భారతదేశంలో రూ.700 కోట్ల మార్కు వైపు దూసుకెళుతోంది. అంతర్జాతీయంగా కూడా వేగం పుంజుకుంది. విదేశాల నుంచి ఇప్పటికి 26 మిలియన్ డాలర్లు ఆర్జించింది. విదేశీ వసూళ్లను కలుపుకుంటే, ప్రపంచవ్యాప్త దురంధర్ నికర వసూళ్లు ప్రస్తుతం రూ.1035 కోట్లుగా ఉన్నాయి.

ఇక విదేశీ వసూళ్లలో ఆవారా (25.8 మిలియన్ డాలర్లు), మేరా నామ్ జోకర్ (22.1 మిలియన్ డాలర్లు), మై నేమ్ ఈజ్ ఖాన్ (20.3 మిలియన్ డాలర్లు), డంకీ (23.7 మిలియన్ డాలర్లు), 3 ఇడియట్స్ (26 మిలియన్ డాలర్లు) రికార్డులను దురంధర్ బ్రేక్ చేసింది. అయితే విదేశాలలోను డార్లింగ్ ప్రభాస్ నటించిన కల్కి 2898 ఏడి దాదాపు 29మిలియన్ డాలర్లతో టాప్ పొజిషన్ లో ఉంది. షోలే 28 మిలియన్ డాలర్లు, బాబీ 29 మిలియన్ డాలర్లు వసూలు చేసాయి. ఈ వసూళ్లను దురంధర్ అధిగమించే అవకాశం ఉందని అంచనా. దురంధర్ పార్ట్ 2 మార్చి 2026లో విడుదల కానుంది.



# రోషన్ తండ్రిని మించిన తనయుడు అవుతాడా?



పుత్రుడు జనియించినప్పుడు కాదు ఆ పుత్రుడు తండ్రి పేరు నిలబెట్టినప్పుడే ఆ తండ్రి ధన్యుడు అవుతాడు. సాధారణంగా తల్లిదండ్రులు ఏ రంగంలో అయితే సెటిల్ అవుతారో.. అదే రంగంలో తమ పిల్లల్ని కూడా సెటిల్ చేయాలని ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. అందులో భాగంగానే సినీ రంగం గురించి ఇప్పుడు ప్రత్యేకంగా చెప్పుకోవాలి. సినీ ఇండస్ట్రీలో హీరోలు, హీరోయిన్లు తమకంటూ ఒక గుర్తింపును తెచ్చుకున్న తర్వాత తమ వారసులకు కూడా అదే స్థాయిని కల్పించాలని చూస్తూ ఉంటారు. అలా తల్లిదండ్రుల వారసత్వంతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన సెలబ్రిటీలు కొంతమంది తల్లిదండ్రులతో సమానంగా గుర్తింపును సంపాదించుకుంటే.. మరికొంతమంది తల్లిదండ్రులకు మించిన పాపులారిటీ అందుకుని అందరినీ ఆశ్చర్యపరుస్తూ ఉంటారు.ఉదాహరణకు రామ్ చరణ్, ఎన్టీఆర్, ప్రభాస్, అల్లు అర్జున్, మహేష్ బాబు లాంటి హీరోల పేర్లు ప్రథమంగా వినిపిస్తూ ఉంటాయి. తల్లిదండ్రులకు మించిన పాపులారిటీని సొంతం చేసుకొని ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. అలా ఇప్పుడు సినీ బ్యాక్ గ్రౌండ్ తో ఇండస్ట్రీలోకి అడుగు పెడుతున్న కొత్త హీరోలు కూడా ఈ హీరోలను చూసి తమ తల్లిదండ్రులకు మించిన క్రేజ్ దక్కించుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. అలాంటి వారిలో సీనియర్ స్టార్ హీరో శ్రీకాంత్ తనయుడు రోషన్ మేక గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరియర్ ను మొదలుపెట్టిన రోషన్ రుద్రమదేవిలో తొలిసారి కనిపించి ఆ తర్వాత నిర్మల కాన్వెంట్ సినిమాలో లీడ్ రోల్ పోషించి ఆకట్టుకున్నారు.ఆ తర్వాత తన తండ్రి శ్రీకాంత్ 1996లో నటించిన పెళ్లి సందడికి ఆధ్యాత్మిక సీక్వెల్ అయిన పెళ్లి సంద%ణ% మూవీను 2021లో చేసి హీరోగా ఇండస్ట్రీకి పరిచయమయ్యారు. ఇక నాలుగేళ్ల గ్యాప్ తీసుకొని ఇప్పుడు ఛాంపియన్ అంటూ స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో క్రిస్మస్ సందర్భంగా ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఈ సినిమా మంచి విజయం అందుకుంది .ఈ సినిమా సక్సెస్ తో అప్పుడే బడా నిర్మాణ సంస్థ గీత ఆర్ట్స్ అధినేత అల్లు అరవింద్ రోషన్ మేకకు తన బ్యానర్ లో సినిమా చేసే అవకాశాన్ని కల్పించారు.
ఇక దీన్ని బట్టి చూస్తే ఒక్క సినిమా ఈయనకు భారీ విజయాన్ని అందించడమే కాకుండా వరుస అవకాశాలు అందిస్తోంది అనే కామెంట్లు కూడా వ్యక్తం అవుతున్నాయి.
అంతేకాదు సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో కూడా మరో ప్రాజెక్టు ఓకే అయింది.ఇలా వరుసగా అగ్ర నిర్మాణ సంస్థలతో అవకాశం రావడంతో టాలీవుడ్ లో రోషన్ క్రేజ్ మరింత పెరిగిపోయిందని చెప్పాలి.
ఇకపోతే విభిన్నమైన కథలను ఎంచుకుంటూ ప్రేక్షకులను ఆకట్టుకోవడానికి ప్రయత్నం చేస్తున్న రోషన్ ఈ బ్యానర్లలో సినిమాలు చేసి సక్సెస్ అందుకున్నారంటే ఖచ్చితంగా మరిన్ని బడా ప్రాజెక్టులు ఈయన తలుపు తడతాయి. ఒకవేళ అవన్నీ కూడా కలిసొచ్చాయి అంటే తండ్రి శ్రీకాంత్ ను మించిన తనయుడు అవుతాడు అనడంలో సందేహం లేదు అంటూ ఫ్యాన్స్ కామెంట్లు చేస్తున్నారు. మరి ఈ మాటను రోషన్ నిలబెట్టుకుంటారో లేదో చూడాలి.